ఆనందాలకేళి..
దీపావళి..




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 171 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శనివారం 02- 11 - 2024 వెల–2




## 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం నేడు కనిపించింది: పవన్ కల్యాణ్

ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 సభ

ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన పవన్ కల్యాణ్

2009 ఎన్నికలు అయిపోయాక అగమ్యగోచరంగా మారిందని వెల్లడి

8లో



ఏలూరు పల్లె వెలుగు న్యూస్

## హైదరాబాద్‌ను అమరావతి దాటేస్తుందా?



హైదరాబాద్ పల్లె వెలుగు న్యూస్

చంద్రబాబు సాధించాలనే తపన ఉన్న నాయకుడన్న కేటీఆర్

హైదరాబాద్ సొంతంగా అభివృద్ధి చెందిందన్న కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెలియదని వ్యాఖ్య

2లో

## తెలుగువాడి ఆత్మగౌరవం ఎన్టీఆర్..

### ఆయన ఆశయాలతో ముందుకెళ్తాం: మంత్రి నారా లోకేశ్

అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

చంద్రబాబు పేరు చెప్పగానే దిగ్గజ కంపెనీల రెడ్ కార్పెట్ వెల్కమ్ అన్న మంత్రి

సీబీఎన్ బ్రాండ్ తోనే ఫార్చూన్ 500 కంపెనీలతో చర్చలు జరిపినట్లు వ్యాఖ్య

రెడ్ బుక్ 3వ చాప్టర్ త్వరలో ఓపెన్ చేస్తామని, తప్పుచేసిన వారిని వదిలేది లేదన్న లోకేశ్

ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ తెలుగు ఎన్నారైలకు పిలుపు

2లో



రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..

## ఉచిత గ్యాస్ సిలిండర్ కు డబ్బు కట్టే అవసరం లేకుండా చూస్తాం: సీఎం



శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో దీపం-2 సభ

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు

సిలిండర్ కు డబ్బు కట్టిన 48 గంటల్లోనే రిఫండ్ అవుతుందని వెల్లడి

శ్రీకాకుళం పల్లె వెలుగు న్యూస్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం (దీపం–2) ప్రారంభించిన అనంతరం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని అందరం కలిసి పోరాడి కాపాడుకున్నామని అన్నారు. ఆడబిడ్డల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఇంటిని సమర్థంగా నడిపించే శక్తి ఆడబిడ్డలకు ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 50 శాతం మంది ఆడబిడ్డలు ఉన్నారని, వారంతా ఆత్మగౌరవంతో బతకాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. నాడు రాజకీయాల్లో మహిళలకు ఎన్టీఆర్ రిజర్వేషన్లు తీసుకువచ్చారని వెల్లడించారు. మహిళల్లో శక్తిసామర్థ్యాలకు కొదవలేదని, అందుకే నాడు డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చామని చెప్పారు. దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, అప్పట్లోనే 59 లక్షల గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై ఎవరూ అపోహ పెట్టుకోవద్దని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ కు

-మిగతా2లో



## తెలంగాణ సచివాలయ భద్రత బాధ్యతలు స్వీకరించిన టీజీఎస్పీఎఫ్

సచివాలయానికి 214 మందితో భద్రత

ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో పూజలు నిర్వహించిన ఎస్పీఎఫ్

సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం

సచివాలయం భద్రత బాధ్యతలను తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) స్వీకరించింది. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన 214 మంది నేడు తెలంగాణ సచివాలయం వద్ద భద్రత విధులను చేపట్టారు. ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో భద్రతా సిబ్బంది ఈరోజు సచివాలయం ఆవరణలో పూజలు చేసి బాధ్యతలను స్వీకరించారు.

ఈ క్రమంలో సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయం గేట్లు, ఇతర ప్రాంతాల్లో సాయుధ గార్డు, లోపల గస్తీ వంటి బాధ్యతలను ప్రభుత్వం టీజీఎస్పీఎఫ్‌కు అప్పగించింది.

మొదట సచివాలయానికి ఎస్పీఎఫ్ భద్రతనే ఉండేది. గత ఏడాది ఏప్రిల్‌లో భద్రత నిర్వహణను తెలంగాణ స్పెషల్ పోలీసులకు అప్పగించారు. అయితే సచివాలయం భద్రతను తిరిగి ఎస్పీఎఫ్‌కే అప్పగించాలని గత ఆగస్ట్ 5న ప్రభుత్వానికి డీజీపీ ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఈరోజు ఎస్పీఎఫ్ బాధ్యతలను స్వీకరించింది.




రంగారెడ్డి జిల్లాలోని ఎక్సైజ్ పీఎస్‌లో న్యాయవాదితో కలిసి హాజరు

ఇటీవల జన్వాడ ఫాంహౌస్ కేసులో కేసు నమోదు చేసిన పోలీసులు

రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో విచారణ

## నయనం రోటరీ ధ్యేయం

రోటరీ కంటి ఆస్పత్రి

వైద్యుల కృషి... సభ్యుల సేవ.. దాతల సహకారం

చీకటిని చీల్చే 'నయన'కాంతులు

ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు




సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. కళ్లు లేని జీవితం ముందుకు సాగలేదు. ఎదుటి వ్యక్తులను ఆకట్టుకునేవి కళ్లు. మన ఆలోచనలు, ఆరోగ్యానికి ప్రతిబింబాలు కళ్లు... రంగుల ప్రపంచాన్ని చూస్తూ... కోటి కాంతులను పంచుతూ... కలలను పండించుకోవాల్సిన కళ్లకు కమ్ముకున్న కాలుష్యం, పోషకాహార లేమితో నిర్జీవంగా మారుతున్నాయి. పొడిబారడం, చూపు మందగించడం, శుక్లాలు వంటి సమస్యలకు గురవుతున్నాయి. ఇలాంటి ఎన్నో బాధలను గుర్తించి దాతల దాతృత్వం, ట్రస్టు సభ్యుల సేవ, వైద్యుల కృషితో పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయి. వీటి ఫలితంగా 40 ఏళ్లుగా నిరుపేదలకు నయనాల వెలుగులను ప్రసాదిస్తోంది ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆస్పత్రి.

-మిగతా2లో

## భారీ వర్షంతో తడిసిముద్దయిన హైదరాబాద్ నగరం

నగరంలో మధ్యాహ్నం వరకు ఎండ

ఆ తర్వాత ఒక్కసారిగా మారిన వాతావరణం

గంట పాటు భారీ వర్షం

నగరంలోని పలు ప్రాంతాలు జలమయం

2లో



హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సిటీలోని అనేక కాలనీలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచింది. నిజాంపేట్, మేడ్చల్, ఖైరతాబాద్, మలక్ పేట్, మియాపూర్, కొండాపూర్, మూసాపేట్, మెహిదీపట్నం, కేపీహెచ్ బీ కాలనీ, దుండిగల్, కండ్లకోయ, జూబ్లీహిల్స్, కూకట్ పల్లి, చార్మినార్, మల్లంపేట్, బోయిన్ పల్లి, కృష్ణాపూర్, మణికొండ, హైటెక్ సిటీ, బేగంపేట, గండి మైసమ్మ, లింగపల్లి, మాదాపూర్ ప్రాంతాలు భారీ వర్షంతో తడిసి ముద్దయ్యాయి.

లింగపల్లి రైల్వే అండర్ పాస్ వద్ద భారీ నీరు నిలవడంతో, ఆ మార్గంలో ట్రాఫిక్ ను ఆపేశారు. గచ్చిబౌలి–లింగపల్లి రూట్లో వచ్చే వాహనాలను నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా మళ్లించారు. ఓ చోట ఆర్టీసీ బస్సులోకి నీరు ప్రవేశించడం సోషల్ మీడియాలో ఓ వీడియోలో కనిపించింది. హైదరాబాదులో ఇవాళ మధ్యాహ్నం వరకు వాతావరణం వేడిగా ఉండగా... ఆ తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గంట పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడం తెలిసిందే.

# హైదరాబాద్‌ను అమరావతి దాటేస్తుందా?

తెలంగాణ రాజధాని హైదరాబాద్ ను అమరావతి దాటేస్తుందా? అని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. నిన్న సాయంత్రం ఆయన 'ఆస్క్ కేటీఆర్' పేరుతో ఎక్స్ వేదికగా అభిమానులు, నెటిజన్ల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ఈ సందర్భంగా ఓ నెటిజన్... ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి తెలంగాణ రాజధానిని దాటేస్తుందని భావిస్తున్నారా? అని ప్రశ్నించాడు.

చంద్రబాబు సాధించాలనే తపన ఉన్న నాయకుడని, అయితే హైదరాబాద్ సొంతంగానే అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఐటీలో బెంగళూరును కూడా దాటేసిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పాలనలో ఏం జరుగుతుందో తెలియదని అభిప్రాయపడ్డారు.

తమిళనాడులో పార్టీని స్థాపించిన హీరో విజయ్‌కు కేటీఆర్ శుభాకాంక్షలు చెప్పారు. 2028లో తాను మళ్లీ మంత్రిగా కనిపించే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్రలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదని, అక్కడ ప్రాంతీయ పార్టీలను తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## పాలకులం కాదు.. ప్రజా సేవకులం!

**పీలేరు, నవంబరు 1** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృ త్వంలోని కూటమి ప్రభు త్వం లో భాగస్వామ్యులైన తాము పాలకులం కాదని.. ప్రజా సేవకులమని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తు న్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం-2 పథకాన్ని శుక్రవారం ఆయన పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు సిలిండర్లు ఉచి తంగా ఇస్తామని అనంతరం మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. పీలేరు మండలంలో దాదాపు 27 వేల మందికి ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనుందన్నారు. గంజాయి విక్రయంలో ఎవరున్నా ఉపేక్షించవద్దని పోలీసుల ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు భీమేశ్వర రావు, టీడీపీ నాయకులు అమరనాథరెడ్డి, కోటపల్లె బాబు, శ్రీకాంత రెడ్డి, పురం రామ్మూర్తి, మల్లెల రెడ్డిబాషా, నారే సతీశ, లక్ష్మీకర, పోలిశెట్టి సురేంద్ర, భాస్కర రెడ్డి, పురం రెడ్డమ్మ, మల్లెల సాధన, రెడ్డిరాణి, స్వర్ణలత, షమ, రమాదేవి, సుభ్రదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### కార్మిక హక్కుల సాధనలో అగ్రభాగం ఏఐటియుసినే -ఎన్నా భార్గవ్.




**బేతంచెర్ల అక్టోబర్ 1 పల్లె వెలుగు న్యూస్** ప్రాణ త్యాగాలతో సాధించిన కార్మిక హక్కులను కాల రాస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పతనం తప్పదని

ఏఐటియుసి పూర్వ జిల్లా నాయకులు ఎన్నా భార్గవ్ అన్నారు.బేతంచర్ల పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐటీయుసీ 105 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బేతంచెర్ల ఏఐటీయూసీ మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్ ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఎన్నా భార్గవ్ సహాయ కార్యదర్శి డి.దస్తగిరి హాజరై, మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో ఏఐటీయూసి స్వాతంత్ర్య సమరయోధుల నాయకత్వంలో ఏర్పడి, స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగాన నిలిచి వేలాది కార్మికులు ప్రాణత్యాగాలు చేసిబ్రిటీష్ వారిని భారతదేశం నుండి తరిమికొట్టడంలో కీలకపాత్ర వహించిందని, నాటి నుండి నేటి వరకు దేశంలో కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తు,అనేక కార్మిక చట్టాలకు రూపకల్పన చేసిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా మారుస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని, ఇలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ఏఐటియుసి జాతీయ ఉద్యమస్ఫూర్తితో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నా ఉదయ్,ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ,ఏఐటియుసి మండల నాయకులు ఏలియా,శివ, ధనుంజయ,నాగేంద్ర సుబ్బారావు, వలి తదితరులు పాల్గొన్నారు

## నవంబర్ 3న వికాస భారతి ఆధ్వర్యంలో హనుమంత్ హెూమయజ్ఞం.

**బేతంచెర్ల అక్టోబర్ 31( పల్లె వెలుగు న్యూస్ ).**

బేతంచెర్ల లోఅక్టోబర్ నెల 23వ తేదీసోమవారం నుండి నవంబర్ 2 వతేదీశనివారం వరకు వికాస భారతి ఆధ్వర్యంలో 40 రోజులు హనుమాన్ చాలీసా పారాయణం జరుగుచున్నది. భక్తాదులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలలో పాల్గొనుట జరుగుతున్నది. అలాగే అక్టోబర్ 23వతేది నుండి నవంబర్ 2 వతేదిశనివారం వరకు గ్రామ గ్రామన జిల్లావ్యాప్తంగా తులసీదాస్ హనుమాన్ చాలీసా పారాయణము భక్తి శ్రద్ధలో వికాస భారతి ఆధ్వర్యంలో నిర్వహింతురు.అనంతరం భక్తిశ్రద్ధలతో చేయుచున్న భగవత్ రామ, హనుమాన్ పారాయణ భక్తులకు నవంబర్ 3వతేది ఆదివారం కాల్వబుగ్గలోని సురభి గోశాల యందు నిర్వహించే హనుమంత్ హెూమ యజ్ఞంలో పాల్గొనవలనని, ఆదే రోజు నిర్వహించే వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగునని, కుల సంఘాలకు సంబంధం లేకుండా, నిర్వహిస్తున్న వనభోజన కార్యక్రమంలో, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుదురని వికాస భారతి నిర్వాహకులు భక్తాదులను కోరారు.



# ఉచిత గ్యాస్ సిలిండర్ కు డబ్బు కట్టే అవసరం లేకుండా చూస్తాం: సీఎం

చెల్లించిన డబ్బు 48 గంటల్లోనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రిఫండ్ అవుతుందని వెల్లడించారు. ముమ్ముందు గ్యాస్ సిలిండర్ కు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా చూస్తామని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ పథకాలు అమలు చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, అందుకోసం రూ.2,729 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నామని అన్నారు. అంతేగాకుండా, పింఛను మొత్తాన్ని మూడు నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చని చెప్పారు. పెన్షన్ ఎవరు ఆపినా నిలదీయండి... పెన్షన్ మీ హక్కు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. పెన్షన్ డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించానని తెలిపారు.

గతంలో కేంద్రం ఇచ్చిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారిమళ్లించిందని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న వారు జవాబుదారీతనంతో ఉండాలని, కానీ వైసీపీ హయాంలో ఉన్నతాధికారులను బెదిరించిన దాఖలాలు చూశామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసులనే తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం, ఇసుక విధానాలను ప్రక్షాళన చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని ఇంతకుముందే చెప్పానని, ఇసుకలో అక్రమాలకు పాల్పడితే పీడీ చట్టం కింద అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం ఉండదు, బెల్టు షాపులు ఉండవు అని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు.

ఇక, విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షిస్తామని హామీ ఇచ్చామని, ఆ దిశగా తమ కృషి ఫలిస్తోందని చెప్పారు. విశాఖ రైల్వే జోన్ కు మార్గం సుగమం చేశామని, విశాఖ రైల్వే జోన్ కు రేపో, ఎల్లుండో భూమిపూజ జరుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టెక్కలి లేదా పలాసతో ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడతామని, మూలపేటలో 10 వేల ఎకరాలతో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మిస్తామని వెల్లడించారు.

రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ప్రకటించామని, భారీ ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నామని చెప్పారు. ఆకాశమే హద్దుగా యువతను ప్రోత్సహిస్తామని, అదే సమయంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వారు కూడా ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఇక, రేపటి నుంచి రాష్ట్రంలో రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు.

# తెలుగువాడి ఆత్మగౌరవం ఎన్టీఆర్..

ఈరోజు ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తుందంటే అందుకు కారణం సీఎం చంద్రబాబునాయుడేనని అన్నారు. ఐటీ మంత్రిగా టాటా చైర్మన్ చంద్రశేఖరన్ తో కేవలం 90 నిమిషాలు చర్చించి టీసీఎస్ తేగలిగానంటే దానికి కారణం కూడా సీబీఎన్ నే అని పేర్కొన్నారు. ఒక్క మెయిల్ తో సత్య నాదెళ్ల అపాయింట్ మెంట్ ఇచ్చారన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి పూలవర్షం కురిపించి ఎన్నారై టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. జోహార్ అన్న ఎన్‌టీఆర్ అంటూ నినాదాలు చేశారు. తర్వాత జరిగిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. వారంరోజుల అమెరికా పర్యటనలో నేను ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా సీబీఎన్ పేరు చెప్పగానే రెడ్ కార్పెట్ తో వెల్కమ్ చెప్పారు. అదీ ఈరోజు మనకున్న సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్. ఆ బ్రాండ్ తోనే తాను ఫార్చ్యూన్ 500 కంపెనీలకు వెళ్లి పెట్టుబడులు పెట్టాలని కోరానన్నారు. ఏపీలో ఎటువంటి సంస్కరణలు తెస్తామోనని ఈరోజు దేశమంతా ఆసక్తిగా మనవైపు చూస్తోందని తెలిపారు.

**ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం..**

ఈరోజు తెలుగు వారు తలెత్తుకొని తిరుగుతున్నారు అంటే దానికి కారణం అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన 9నెలల్లో అధికారంలోకి తెచ్చిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మగౌరవం పేరు చెబితే గుర్తుకువచ్చేది విశ్వ విఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారేనన్నారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన ఏ ఆశయం కోసం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలతోనే పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు టీడీపీకే సొంతం అన్నారు.

గత ప్రభుత్వంలో చేయని తప్పుకు బాబుగారిని జైలులో బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా... ఎన్నారైలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారని, ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చిందని తెలిపారు. ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని బ్రాహ్మణి ప్రశ్నించినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ లో గ్రాటిట్యూడ్ సభకు 45వేల మంది హాజరు కావడం చూశాక, బ్రాహ్మణి మళ్లీ ఆ విషయం గురించి మాట్లాడలేదన్నారు.

**మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్..**

వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా పెట్టుబడిదారులను కలిశాను. కానీ, ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. అందరూ మిమ్మల్ని ఎన్నారైలు అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్ఐలు అనే అనుకుంటా. ఎంఆర్ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ అని అన్నారు. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా, అమలాపురంలో ఉన్నానా అనే డౌట్ వస్తోందని పేర్కొన్నారు. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ అని మంత్రి లోకేశ్ అన్నారు.

సంపాదించిన రూపాయిలో 10పైసలు సొంతగడ్డకు ఖర్చుపెడుతున్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో రూ.2లక్షలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారు. చరిత్రలో ఎప్పుడూ రానివిధంగా ఈసారి కూటమి అభ్యర్థులకు మెజారిటీలు వచ్చాయని గుర్తు చేశారు. 92శాతం సీట్లు ఇచ్చారంటూ హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి ప్రజలు తనను 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని, రాష్ట్ర ప్రజలంతా సైకోని తరిమికొట్టాలని కంకణం కట్టుకోవడం వల్లే ఇంతటి ఘనవిజయం సాధ్యమైందన్నారు.

**ఎన్నారైలు కూడా సైకో బాధితులే..**

ఐదేళ్లలో రాష్ట్రం నాశనమైందని, ఎన్నారైలు కూడా సైకో బాధితులేనని లోకేశ్ అన్నారు. కాలిఫోర్నియాలోని ఒక వ్యక్తి రూ. 500 కోట్లు అమరావతిలో పెట్టుబడి పెట్టారు. వైసీపీ వచ్చాక విజిలెన్స్ వాళ్లను పంపి ఇబ్బందులు పెట్టారు. అడుగడుగునా అవమానించారు, అయినా ఆయన ధైర్యంగా నిలబడ్డారని గుర్తు చేశారు. తాను కూడా గత ప్రభుత్వంలో బాధితుడ్నేనని తెలిపారు. తాను యువగళం పాదయాత్ర చేస్తుంటే జీఓ1 తెచ్చి అడ్డుకోవాలని చూశారని, ఆ జీఓను మడతపెట్టి జేబులో పెట్టుకోమని చెప్పినట్లు పేర్కొన్నారు. పాదయాత్రలో మాట్లాడుతుంటే తన స్టూల్, మైక్ లాగేశారని, అడుగడుగునా ఇబ్బంది పెట్టినట్టు తెలిపారు. ఆ సమయంలో నాకు అండగా నిలచింది టీడీపీ కార్యకర్తలేనని చెప్పారు. ఆరోజే ఎర్ర బుక్కు గురించి చెప్పా, ఇప్పుడు జగన్ గుడ్ బుక్ తెరుస్తాడంట, నోట్ బుక్ చదవడమే రాదు, గుడ్ బుక్ లో ఏం రాస్తారు? అని ఎద్దేవా చేశారు. గత అయిదేళ్ల అరాచక పాలనలో పెట్టుబడులు పొరుగురాష్ట్రాలకు వెళ్లిపోయాయని, ఇప్పుడు పెట్టుబడులు తెచ్చే బాధ్యత కూడా తనపై ఉందన్నారు.

**వారికి సినిమా చూపించే బాధ్యత నాది..**

రెడ్ బుక్ లో ఒక చాప్టర్ అయిపోయింది.. రెండోది ఓపెన్ అయింది.. మూడో చాప్టర్ గురించి రాము, వెంకట్రావుని అడగండి అని లోకేశ్ అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నానని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలే వారి కుర్చీలు మడతపెట్టారని, చంద్రబాబు తలుచుకుంటే వాళ్లను లోపల వేయడం 2 నిమిషాల పని అని అన్నారు. చేయని తప్పుకు 53రోజులు జైలుశిక్ష అనుభవించిన ఆయనకు బాధ ఉండదా? అని ప్రశ్నించారు. ప్రజలు మనకు అఖండ విజయాన్ని ఇచ్చినందుకు హుందాతనంగా, గౌరవంగా ఉండి ప్రజల కోసం పనిచేయాలని తెలిపారు.

గాడితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టాల్సిన గురుతర బాధ్యత తమపై ఉందన్నారు. పద్ధతి ప్రకారం రెడ్ బుక్ అమలుచేస్తామని చెప్పుకొచ్చారు. తాను తగ్గేదే లేదని, పార్టీ కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారికి సినిమా చూపే బాధ్యత తనేదేనని అన్నారు. తాము కూడా మనుషులమేనని, విశాలమైన వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయన్నారు. అంతమాత్రాన అలిగి పడుకోవద్దని, తమ దృష్టికి తెస్తే సరిచేసుకుంటామన్నారు. మీకు ఉన్న సమస్యలు కొన్ని తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఎన్నారైలతో మంత్రి లోకేశ్ అన్నారు.

**ప్రతి తెలుగువాడు పారిశ్రామికవేత్త కావాలి..**

తెలుగువారు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయమన్నారు మంత్రి లోకేశ్. ఏపీఎన్ఆర్‌టీ ద్వారా ఆదాయాన్నిపెంచేందుకు స్కిల్ శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి తెలుగువాడు పారిశ్రామికవేత్త కావాలన్నారు. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం తెలుగువారిదేనని తెలిపారు. ఎన్ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టాలని, వారికి అండగా నిలిచే బాధ్యత తనదేనన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం యువతకు ఉద్యోగాలిస్తేనే మనం మళ్లీ ప్రజాక్షేత్రంలో నిలబడతాం. ఇందుకు ఎన్ఆర్ఐలు తమ వంతు సహకారం అందించాలన్నారు. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టిందని, చంద్రబాబు మూడు వేల పెన్షన్ ను ఒకే ఒక్క సంతకంతో నాలుగు వేలు చేశారన్నారు. వైసీపీ హయాంలో ఒక్క డీఎస్సీ వెయ్యలేదని విమర్శించారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16,500 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందని పేర్కొన్నారు. సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని, దీపావళి సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మనం నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు.

## నయనం రోటరీ ధ్యేయం

**వివరాల్లోకెళితే....**

కంటి కటకం 35 శాతం ప్రొటీన్‌తోనూ 65 శా తం నీటితో నిండిఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ప్రొటీన్ క్షీణిస్తూ ముద్దలుగా తయారవు తుంది. ఐదు పదులు దాటిన సగం మందికి, ఏడు పదులు దాటిన 70 శాతం మందికి కంటి సమస్యలు మొదలవుతాయి. ఫలితంగా క్రమ క్రమంగా చూపు మసకబారుతుంది. చూపు పరిధిలో (ఫీల్డ్ ఆఫ్ విజన్) మధ్య ప్రాంతం మ సకబారుతుంది. రంగులు యధాతథంగా కన్పించవు. స్పష్టత లోపిస్తుంది. ఇలాంటి సమస్యలన్నీ ప్రజలను పట్టి పీడిస్తుంటోంది. కంటి సమస్య నుంచి బయట పడాలంటే మహానగరాలకు వెళ్లాల్సి వస్తుండేది. అంతేకాకుండా అక్కడ వైద్యానికి అయ్యే ఖర్చు తడిసి మొపడయ్యేది. దీంతో 1985లో ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే కొప్పరపు సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు, ప్రముఖ పారి శ్రామికవేత్త దేవరశెట్టి మోహన్‌రావు, పేదల కోసం రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్టును స్థాపించారు. ఇక్కడ అప్పట్లోనే పేదలకు నాణ్యమైన వైద్యం, ఉచితంగా కంటి సేవలు అందించేవారు. ఎంతో మహెూన్నతమైన సంకల్పంతో స్థాపించా రు. 2004లో సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు అల్లుడు గాథంశెట్టి రామక్రిష్ణ(యూఎస్ఏ), మరి కొందరు కలిసి ఈ ఆస్పత్రిని పునరుద్ధరించారు.

2005 నుంచి తాండవకృష్ణ, ఎంవీఎన్ ప్రభు, కోటా శివకుమార్ సహా మరో 13 మంది ఉచితంగా ఈ ట్రస్టు ద్వారా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్టు ద్వారా వందలాది మంది నిరుపేదలు ఉచితంగా కంటి వైద్యం పొందుతున్నారు. వైద్యసేవలు, శస్త్ర చికిత్స, ఉచితంగా ఆహారం, మందులు, కంటి అద్దాలను ఆస్పత్రి సమకూర్చుతుండడంతో పేదల కళ్లల్లో వెలుగులు నిండుతున్నాయి.

**ఆధునిక వైద్యసేవలు**

రోటరీ కంటి ఆస్పత్రి పరిసరాలు శుభ్రంగా కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉన్నాయి. రోటరీ కంటి ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులు, 20 మంది సిబ్బంది నిత్యం వైద్యసేవలు అందిస్తున్నారు. 20 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆస్పత్రి పేదలకు ఉచిత వైద్యం అందించడమేకాక ధనవంతులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన శస్త్ర చికిత్సను కూడా చేపడుతున్నారు. ఆస్పత్రిలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యసేవలు అందుతున్నాయి. ఇందులో అత్యాధునిక వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్, కంటి విభాగానికి సంబందించిన ఆధునిక పరికరాలైన ఏఆర్ మిషన్, ఎస్కాన్, లాన్సోమీటర్, స్కిట్‌ల్యాంప్, ఫ్యాకో ఎమల్సిఫికేషన్ సర్జరీ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్స, సమర్ధవంతమైన వైద్యుల నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయి.

ప్రతినెల మొదటి ఆదివారం నంద్యాలకు చెందిన రెటీనా వైద్యుడు డాక్టర్ క్రాంతి ఇక్కడ ఉచితంగా కంటి పరీక్షలు, నిర్ధారణ చికిత్స నిర్వహిస్తున్నారు. అంతేకాక ట్రస్టు ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ విభాగాలవైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ఓపీ విభాగంలో ప్రతినెల సుమారు 3 వేల మంది ఇక్కడ వైద్యసేవలు పొందుతున్నారు. నెలకు సుమారు 300 ఆపరేషన్లు చేస్తున్నారు. శస్త్ర చికిత్స సమయంలో ఉచితంగా రక్త పరీక్షలను ఆస్పత్రిలోనే నిర్వహిస్తున్నారు. వైద్యులు, సిబ్బంది జీతభత్యాలు అందుతుండగా, ట్రస్టు సభ్యులందరూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పేదలకు సేవా భావంతో ఉచిత సేవలు అందిస్తున్నారు.

**పేదల సేవే పరమావధి**

రోటరీ కంటి ఆస్పత్రిలో దాదాపుగా 40 ఏళ్లుగా పేదలకు ఉచిత కంటి వైద్యసేవలు నిర్వహిస్తున్నారు. రేషన్‌కార్డు ఉన్నవారికి ఉచిత వైద్యసేవలు, శస్త్ర చికిత్స, ఉచితంగా ఆహారం, మందులు, కంటి అద్దాలు అందిస్తున్నాం. సభ్యుల సేవాభావం చాలా గొప్పది. నేను 15 ఏళ్లగా ఇక్కడ సేవలను అందిస్తున్నాను. పేదలకు సేవ చేయడమే ట్రస్టు ముఖ్య ఆశయం.

## ఆనందాలకేళి.. దీపావళి..

కులమతాలకు అతీతంగా, చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల నడుమ కష్టాల చీకట్లు తొలగించి సుఖాల వెలుగులు ప్రసాదించాలని కోరుతూ ఉత్సాహంగా జరుపుకునే పండుగ దీపావళి. ఆనంద దీపాలను మదిలో వెలిగించుకొని సుఖసంతోషాల జీవితానికి స్వాగతం పలుకుతూ దీపావళిని ఎంతో సరదాగా జరుపుకుంటారు. ఇంటిని దీపాలతో అలంకరించి లక్ష్మీదేవికి స్వాగతం పలికి అష్ట ఐశ్వర్యాలు ఉండాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగే దీపావళి. దీపాల వెలుగులతో నిండే దివాళికి ప్రజలు సిద్ధమయ్యారు. దీపావళి సంబరం అంబరాన్ని అంటేలా గురువారం పండుగ చేసుకునేందుకు జిల్లా వాసులు సమాయత్తమవుతున్నారు. వెలుగులు జిలుగుల మధ్య గ్రామాలు పట్టణ ప్రాంతాలు నిండిపోయాయి. ఇక గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో వెలసిన టపాసుల దుకాణాలు అక్కడక్కడ కొనుగోలుదారులతో కిక్కిరిస్తున్నాయి. ఆనందాల దీపావళిని అప్రమత్తంగా జరుపుకోవాలని పలువురు కోరారు. టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**'ధరా'జువ్వలు..!**

బాలలకు ఆనందాన్ని ఇచ్చే బాణసంచా ధరలు మార్కెట్లో ఆకాశానికి అంటేశాయి. జీఎస్టీ రాకతో, వ్యాపారులు కొంత మేరకు ధరలు తగ్గిస్తున్నా, పూర్తిస్థాయిలో మాత్రం ధరలు దిగిరాలేదు. తమిళనాడు రాష్ట్రంలోని శివకాశీ నుంచి స్థానికంగా బాణసంచా లైసెన్సు కలిగిన వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. ఏటా పెరుగుతున్న ముడి సరుకు ధరలు, రవాణా ఖర్చులు బాణసంచా విక్రయదారులపై పడుతున్నాయి. అయినా స్వల్ప లాభాలను చూసుకొనే అమ్మకాలు చేస్తున్నామని వ్యాపారులు చెబుతున్నారు. అప్పట్లో రూ.200 పెడితే సంచుల కొద్దీ టపాసులు వచ్చేవి. ఇప్పుడు రూ.2వేలు పెట్టినా చిన్న సంచి నిండటం లేదని వినియోగదారులు వాపోతున్నారు.

# ఆసుపత్రి ఆవరణ మరియు విభాగాలను రోజు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడండి

**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గ్రాండ్ రౌండ్స్**

**రోగులకు నాణ్యమైన భోజనం అందించండి**

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గ్రాండ్ రౌండ్స్ లో భాగంగా, ఈరోజు పలు విభాగాలైన సూపర్ స్పెషాలిటీ న్యూరో సర్జరీ, యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, క్యాజువాలిటీ, ఎం సి హెచ్, గైనిక్, న్యూరాలజీ, ఎండోక్రైనాలజీ, పలు ఓపి విభాగాలు , జనరల్ సర్జరీ, మెడికల్, ఆర్తో, ఈ ఎన్ టి, డెర్మటాలజీ మరియు డైట్ విభాగం తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు.

న్యూరో సర్జరీ విభాగంలో ఆపరేషన్ థియేటర్లో ఏసీలు పనిచేయకపోవడంపై వాటి గురించి ఆరా తీశారు అనంతరం ఏసీల మరమ్మత్తులు కొరకు నా ఫస్ట్ ప్రయారిటీ లో ఈరోజు న్యూరో సర్జరీ విభాగంలో ఏసీల మరమ్మత్తులకై యుద్ధప్రాతిపదిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఆసుపత్రిలో సెక్యూరిటీ మరియు శానిటేషన్ సిబ్బంది, మరియు స్టాఫ్ నర్సెస్, ఎమ్మెన్వో మరియు ఎఫ్ ఎన్ ఓ సిబ్బంది యొక్క ప్రతినెల వారు ఏ విభాగాల్లో పని చేస్తున్నారు వారి యొక్క డ్యూటీ రోస్టర్ ప్రతినెల అందించాలని వారికి ఆదేశించారు.

ఆసుపత్రి సిబ్బంది ప్రతి ఒక్కరు ఐడి కార్డ్ మరియు డ్రెస్ కోడ్ మైంటైన్ చేయాలని వైద్యులు మరియు సిబ్బందికి తెలియజేశారు.

ఆసుపత్రి ఆవరణ మరియు విభాగాలను రోజు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు.

డైట్ విభాగాన్ని పరిశీలించి పేషెంట్లకు అందిస్తున్న భోజనాల గురించి ఆరా తీశారు అనంతరం పేషెంట్లకు మెరుగైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఆదేశించారు.

ఆసుపత్రిలోని పేషెంట్ కు సంబంధించిన విసిటింగ్



పాసులను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

ఆసుపత్రిలో పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ ఆఫీసర్, డా.సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి, రమేష్ బాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ %+%1 శ్రీమతి. సావిత్రిబాయి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం.



**బేతంచెర్ల నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం బేతంచెర్ల పట్టణ పరిధిలోగల బుగ్గానిపల్లెలోని ప్రభుత్వ పాఠశాల నందు 250 మంది బడి పిల్లలకు భోజనం ప్లేట్లనుమండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్, మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కంద గడ్డల జనార్ధన్ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఆలం పల్లె రాజశేఖర్ కు మరియు భజన పాటి అనీల్ కుమార్ లకు మండల ఆర్య వైశ్య సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు విష్ణు, సుధీర్, సురేష్, శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, ప్రశాంత్, ప్రవీణ్, సూర్య, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి నగర్ లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు. అధికారులు విఫలం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** నందమూరి నగర్ లో సిసి రోడ్లు. వీధి దీపాలు డ్రైనేజీలు ఏర్పాటు చేయడం లో మంత్రులు%ఎ%ఎంపీలు ఎమ్మెల్యేలు. కౌన్సిలర్ లు. ఘోరంగా విఫలం అయినారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.అనంతరం మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంత మైన నందమూరి నగర్ ఏర్పడి 40 సంవత్సరములు దాటిన కూడా ఇప్పటికీ ఆ ప్రాంతం ఒక మారుమూల ప్రాంతముగా అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా నందమూరి నగర్ లోని జెండా మాన్ ఎదురుగా శివాలయం వెనక భాగాన కొన్ని రహదారులు సిసి రోడ్లు లేక చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు నెలలకొద్దీ నిలబడి దోమలు. విషపురుగులతో ఆ ప్రాంత వాసులు అనేక బాధలు పడుతూ ఉంటారు. నందమూరి నగర్ అని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి పేరు ఆ ప్రాంతానికి పెట్టి టిడిపి వారు మరచిపోయినారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎంత మంది మంత్రులు ఎమ్మెల్యేలు కౌన్సిలర్లు వచ్చిన ఇప్పటికీ ఆ ప్రాంతం అభివృద్ధి చెందలేదు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న శిల్పా రవి గారు వచ్చి ఈ రోడ్లు శాంక్షన్ అయినవి అని శంకుస్థాపన చేసి స్థిలాఫలకం కూడా నిర్మించినారు కానీ రెండు నిలువు రోడ్లు వేసి ఒకవైపునే కాలువ వేసి అడ్డరోడ్లు నిలుపుదల చేసినారు.ఎన్నిసార్లు చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ దగ్గరకు పోయిన ఇప్పుడు వేస్తాం అప్పుడు వేస్తామని దాటవేస్తున్నారు ఇక్కడనేమో రోడ్లకు అమౌంట్ శాంక్షన్ అయిందని చెప్తున్నారు కానీ వేయడం లేదు.ఈ ప్రాంతానికి రాజకీయ నాయకులు వచ్చి మాతో ఓట్లు వేయించుకుంటారు. పన్నులు. కట్టించుకుంటారు కానీ మా సమస్యలు పట్టించుకోరు అని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు.ఇప్పటికైనా



మినిస్టర్ గారు ఈ ప్రాంతంపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నందమూరి నగర్ సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పరిశీలించడం జరిగింది. పరిశీలించిన వారు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేనా నాయకులు మా భాష రహిమాన్ టెంకాయల భాష మా భాష ఉన్నారు. 38వ వార్డు ప్రజలు, పద్మ,షాహిద్,నరసమ్మ,కృష్ణవేణి,సుబ్బలచ్చమ్మ,లక్ష్మీదేవి,నూర్జపశిన్,నాయక్. సుధాకర్ రఫీ తదితరులు పాల్గొన్నారు .

# ఎం.పి బస్తిపాటి నాగరాజు ను కలిసిన ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.వెంకటేశ్వర్లు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్. వెంకటేశ్వర్లు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు.. నగరంలోని ఎం.పి కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో ని పలు అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ తో చర్చించిన ఎం.పి... వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని విధాలా సౌకర్యాలు కలిపించి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు..



# ప్రతి ఇంటిలో వెలుగులు నింపేందుకే.... దీపం పథకం...

**ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా,**

**కూటమి ప్రభుత్వానికి మహిళలంతా రుణపడి ఉండాలి,**

**ఆత్మకూరు నవంబర్01 పల్లె వెలుగు న్యూస్** మహిళలకు ఆర్థికంగా చేయూతనందించడంతోపాటు ప్రతి ఇంటిలో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం దీపం పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేయడం జరిగిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణములో దీపం పథకం-2 కార్యక్రమం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ రత్న రాధిక, గౌరీ శంకర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గంగాధర్ రెడ్డి ల ఆచవరంలో చేపట్టగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుడ్డా పాల్గొని సిలిండర్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన సాగించి



రాష్ట్ర స్థితిగతులను దుర్మార్గంగ మార్చి అప్పుల ఊబిలో నెట్టిందన్నారు, అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ పింఛన్ సొమ్మును పెంచడంతో పాటు భూహక్కు చట్టాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు, మహిళలు బాగుంటే కుటుంబం బాగుంటుందని దీంతో సమాజం, రాష్ట్ర అభివృద్ధి చెందుతుందనిమహిళాభివృద్ధికిపెద్దపీటవేసింది,చంద్రబాబు నాయుడే నాని అన్నారు, స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరిచి ఉచితంగా గ్యాస్ లు అందించారని అన్నారు, నేడు దీపం పథకం -2, కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందజేస్తామని ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయమన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి సిలిండర్లు



అందేలా అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు చొరవ తీసుకోవాలని అన్నారు, దీపం పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రతి మహిళ రుణపడి ఉండాలని ఆయన అన్నారు, అనంతరం మండలంలో ఉచిత సిలిండర్లు పంపిణీ చేసే ఆటోను ఎమ్మెల్యే బుడ్డా జెండా ఊపి ప్రారంభించాడు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల శివరాం రెడ్డి సురేష్ రెడ్డి కొప్పురపు రవి ప్రసాద్, అబ్దుల్లాపురం భాష కలిముల్లా, నాగూర్ ఖాన్ ,షాబుద్దీన్ శివశంకర్ శర్మ, మల్లికార్జున రెడ్డి, కురుకుందబాబు,మద్దిలేటి,రామ్మూర్తి,కొండలరావు, తిరుపమయ్య, గౌస్ లాజం, దినకర్ రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యంపై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01.పల్లె వెలుగు న్యూస్** నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ జిల్లా ఎన్నికల విభాగం ఆద్వర్యంలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం పై అవగాహన సదస్సును విర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్రమణ్యం తెలిపారు. ప్రతి పౌరుడు తమ ఓట హక్కును సరైన రీతిలో మానవత దృక్పథంతో వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంతో యొక్క ప్రాథమిక లక్ష్యం భారతదేశంలో నిజమైన ప్రజాస్వామని నిర్వహించడం , అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు క్రమబద్ధంగా విని యోగించుకోవడం మరియు ఎన్నికల ప్రక్రియకు సంబందించిన ప్రాథ మిక పరిజ్ఞానాన్ని అందించ దానికి కృషి చేస్తున్నామని స్కిల్ డెవలవెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యంలో సీనియక్ అసిస్టెంట్ రామనాథరెడ్డి, హుస్సేన్, రంజిత్, బాలరెడ్డి కంఠం కో-ఆర్డినేటర్ నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితునికి సీఎం సహాయనిది చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** దారిద్ర రేఖకు దిగువనగా ఉండి దీర్ఘకాలిక వ్యాధులు మరియు అనేక ప్రమాదాలకు లోనైన పేదలను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ప్రజలకు ఒక వరంలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామములో సూర్యనారాయణ గౌడ్ కు సీఎం రిలీఫ్ పండు కోసం దరఖాస్తు చేసుకున్న బాధితుని గృహమునకు స్వయాన ఎమ్మెల్యే వెళ్లి టీడీపీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి,కుమ్మరి గోవిందు, మద్దిలేటి గౌడ్, షమిన్ బాషా ల కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన 85,226 చెక్కు ను అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే ను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పింఛన్ పంపిణీలో భాగంగా నగదును పించన్ దార్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శి, వివో వసంత, గ్రామ టిడిపి నాయకులు కృష్ణ, రామకృష్ణ, భూషిగౌడ్,నాగేంద్ర గౌడ్, నందికొట్కూరు పట్టణ టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ , చిన్న వంశి తదితరులు పాల్గొన్నారు.



# పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించిన ఉప కమిషనర్ ఈ ఓ ఎం రామాంజనేయులు.

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు స్వాతి నక్షత్రమును పురస్కరించుకొని ఆలయ అర్చక బృందం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు శుక్రవారం తెలియజేశారు.భక్త జన సందోహం నడుమ స్వామి అమ్మవార్లకు పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహించడం జరిగింది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నూతనఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన నాగజ్యోతి,

## బుడ్డారాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో,

**ఆత్మకూరు నవంబర్01పల్లె వెలుగు న్యూస్** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా డి, నాగజ్యోతి,శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, ఇదివరకు విధులు నిర్వహించిన ఆర్డిఓ ఏం దాసు, పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో నాగజ్యోతి బాధితులుచేపట్టారు,బాధ్యతలు చేపట్టిన నాగజ్యోతి శ్రీశైలం నియోజకవర్గంశాసనసభ్యులు బుడ్డారాజశేఖర్.రెడ్డినిపుష్పగుచ్చంఇచ్చిమర్యాదపూర్వకంగా కలిశారు,ఈసందర్భంగాఆర్డిఓ నాగజ్యోతి మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు కిందిస్థాయి సిబ్బంది రైతుల సహకారంతో నాణ్యమైన సేవలందిస్తూ భూ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని అన్నారు, డివిజన్ పరిధిలో అందరికి అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి మెరుగైన సేవలు తో ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు,



## ఊరూర దీపావళి వేడుకలు



**కొత్తపల్లి: నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని అన్ని గ్రామాలలో ఊరూర గురువారం పర్వదిన దీపావళి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. వేకుజాముననే యువతులు, మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి గ్రామాలలోని వివిధ ఆలయాల్లో దేవి, దేవతలకు విశేష పూజలు చేసుకున్నారు. ఇళ్లముందు నుగ్గులు, వేసి దేవతలకు నైవేధ్యములు పెట్టి భక్తితో పూజలు చేసుకున్నారు. రాత్రి వేలలో టపాకాయలు పేలుస్తూ యువతి, యువకులు, చిన్నారులు సంబరాల్లో మునిగితేలారు. టపాసుల వేలుతురులో గ్రామాలు దివ్యల్ల వేలిగిపోయాయి. సంతోషంగా దిపావలి వేడుకలు ప్రజలు జరుపుకొన్నారు. కొత్తపల్లిలో మహిళలు మట్టి ప్రమిధలలో దీపాలు వెలిగించి సంప్రదాయబద్దంగా దీపావలిని జరుపుకోవడం విశేషం

## మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య.




**నందికొట్కూరు నవంబర్ 1పల్లె వెలుగు న్యూస్** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలో భాగంగా వృద్ధులకు పింఛన్ల పెంపు, రైతన్నలకు టైటిల్ లీడ్ యాక్ట్ రద్దు, నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణలతో పాటుగా , డీఎస్సీ నోటిఫికేషన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీలను నెరవేస్తూ ప్రజల మెప్పు పొందుతున్న ప్రజానేత సీఎం చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొనియాడారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోనే జై కిసాన్ పార్క్ నందు మండల తాసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన స్పెషల్ అధికారి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ ఎస్ బేబీ, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ ల ఆధ్వర్యంలో దీపావళి కానుకగా మహిళల సేవలో దీపం 2 కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గీత జయసూర్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాడు నేడు ఎల్లప్పుడు మహిళల సంక్షేమం కోసం సాధికారత కోసం పరితపించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. నేడు మహిళల సేవలో దీపం పథకం 2 కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ పంపించేసి పేదల కుటుంబాలలో ఇబ్బందులు లేకుండా వెసులుబాటు కల్పించమన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని సద్విని చేసుకోవాలని ప్రజలను కోరారు. అదేవిధంగా గత ప్రభుత్వాలు పేదల పక్షాన వారి సంక్షేమ పట్ల ఆలోచించిన సందర్భాలు లేవని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. అందుకే గత ఎన్నికలలో సరైన గుణపాఠం చెప్పి ప్రజా తీర్పుని ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో తాము ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ ప్రజల ఆకాంక్షనేనన్నారు. వృద్ధులకు,వికలాంగులకు , వితంతువులకు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాల తీసుకున్న ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని, కానీ నాడు నేడు వృద్ధుల పట్ల వికలాంగుల పట్ల వితంతుల పట్ల ఆదరణ చూపుతూ, తాము స్వతంత్రంగా స్వసక్తితో జీవన మనుగడ సాధించేందుకు ప్రోత్సాహకరంగా పింఛన్లు పెంచి వారి జీవితాలలో వెలుగులు నింపుతున్న గొప్ప నేత ప్రజానేత తమ అధినేత చంద్రబాబు అని అందుకు గర్వపడుతున్నామన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు రవాణా మార్గాలు సరిగా లేకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు నిధులు వెచ్చిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం కోటాది రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల పట్ల అభాగ్యుల పట్ల భరోసానిస్తూ తమ అధినేత చంద్రబాబుపై ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సత్యనారాయణ పట్టణ ఎస్సై సురేష్,పట్టణ టిడిపి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ చిన్న రాజు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షకీల్ అహ్మద్, క్లస్టర్ ఇంచార్జెస్ లాయర్ జాకీర్ హుస్సేన్,ముర్తు జవాలి, నాయకులు సనా అబ్దుల్లా ,సౌదీ చాంద్ భాషా, ఆర్ట్ శీను ,పగడం సోమశేఖర్ , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, నాయకులు జాన్, కాటేపోగు నాగ సురేష్ ప్రవీణ్ రగడ,మారుతి నగర్ వార్డ్ ఇంచార్జ్ శాంతరాజు,మహిళా నాయకురాలు డాక్టర్ మీనాక్షి, డాక్టర్ వనజ, వివిధ శాఖల అధికారులు వెలుగు ఏపీఎం శ్రీనివాసులు, మరియు మహిళలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రపంచ శాంతి కోసం సైకిల్ యాత్ర చేపట్టిన యేసేపు

**పల్లె వెలుగు న్యూస్ – వెలుగోడు**

ఆంధ్ర ,తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో యాత్ర.

ప్రపంచ శాంతి కోరుతూ నంద్యాల జిల్లా వెలుగోడు మండలం మోత్కూరు గ్రామానికి చెందిన 102 సంవత్సరాల యే సేపు దేశంలోని ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో సైకిల్ పైనే యాత్ర చేస్తూ ప్రపంచ శాంతి కోసం ,ఏసుక్రీస్తు వాక్యములను ప్రజలకు ఉపదేశించాడు. ప్రజలు చేసిన పాపాలను కడగడానికి ఈ లోకానికి యేసు క్రీస్తు వచ్చాడని సన్మార్గంలో ప్రజలు నడవాలని ప్రచారం కొనసాగించాడన్నారు. సైకిల్ యాత్రలో ఓసారి ట్రాక్టర్ రాళ్లు పైన పడ్డ కూడా దేవుని కృపతో క్షేమంగా బయటపడ గలిగాను అన్నారు. ఈ సైకిల్ యాత్రలో అనేకమంది సన్మానించడంతోపాటు ప్రసంగించారు అన్నారు.




# దీపం-2 పథకం ద్వారా పేదల జీవితంలో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి






**సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా**

**సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం**

**జిల్లాలో దీపం -2 పథకం కింద 4 లక్షల 72 వేల 851 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేత**

**ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2 వేల 800 కోట్ల రూపాయలు మంజూరు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్**

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో..**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దీపం-2 పథకం ద్వారా పేదల జీవితంలో వెలుగులు నింపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ తెలిపారు..

శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం) కార్యక్రమాన్ని నిర్వహించారు..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమంలో భాగంగా అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు.. ప్రతి నెల 1 వ తేది నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ను అందిస్తున్నామన్నారు.. ఒకవేళ 1వ తేది ప్రభుత్వ సెలవు ఉంటే ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్ర ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు... 26 రాష్ట్రాల కంటే పెన్షన్ ఎక్కువగా ఇస్తున్న రాష్ట్రం మనదేనన్నారు ...

సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.. ఈ పథకం ద్వారా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ముఖ్యమంత్రి వర్యులు మాట ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగానే ఈరోజు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి ఒక్కొక్క లబ్ధిదారుడి మీద 3 వేల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు... అదే విధంగా సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు..

సంక్షేమమే కాకుండా ఎన్నో అభివృద్ధి పనులు కూడా ఎన్నో చేస్తున్నామన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, పెట్టుబడులే లక్ష్యంగా మానవ వనరుల అభివృద్ధి,ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ అమెరికా పర్యటనలో వివిధ సంస్థలు, ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సెలవు రోజు అని కూడా లేకుండా ప్రజా ప్రతినిధులు అందరూ ప్రతిరోజూ చాలా కష్టపడుతున్నామన్నారు..

గత ప్రభుత్వం అభివృద్ధి అనే విషయాన్ని పక్కకి పెట్టారని,, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలి, 2047 నాటికి రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనలతో ముందడుగు వేస్తున్నామన్నారు.

జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక వాడ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2 వేల 800 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయన్నారు.. పరిశ్రమల ఏర్పాటు వల్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగి వేల కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు... రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన నూతన ఇండస్ట్రియల్ పాలసీ మిగతా రాష్ట్రాలతో పోలిస్తే బాగుందని ఇతర రాష్ట్రాల వారు కూడా ప్రశంసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు....

కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం-2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం)కార్యక్రమం కింద జిల్లాలో అర్హులైన 4 లక్షల 72 వేల 851 మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నారన్నారు... ఈ పథకం పై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఉచిత ఇసుక విధానం అమలులో భాగంగా ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో సీనరేజ్ ఛార్జ్ లను కూడా తొలగించారన్నారు.. అమలు చేసే పథకాలలో ఎటువంటి లోపాలు ఉండకుండా పారదర్శకంగా ఉండాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల లక్ష్యమన్నారు... దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో వెలుగులు నింపలనే ఉద్దేశ్యంతో దీపం – 2 పథకం ద్వారా లబ్దిదారులకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నారన్నారు ..రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారన్నారు..

జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన దీపం-2 పథకాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీకాకుళం జిల్లాలో ఈ రోజు ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధుల వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న సిఎం ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దీపం-2 ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే మహిళలూ వంటింట్లో కట్టెల పొయ్యి ద్వారా వచ్చే పొగ వల్ల వారు పడుతున్న కష్ట నష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వారి ఆరోగ్యం దెబ్బతినకూడదనే మంచి అభిప్రాయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా సంవత్సరానికి 3 సిలిండర్లు అర్హులైన కుటుంబాలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ఈ నెల 29వ తేది నుండి బుకింగ్స్ చేసుకోవచ్చు అని వాటిని 31వ తేదిన దీపావళి నాడు అందజేయడం జరిగిందని దానికి సంబంధించిన నగదును 24-48 గంటలల్లోపు చెల్లించిన మొత్తాన్ని ఆధార్ కార్డు తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంవత్సరంలోని నాలుగు నెలలను ఒక్కొక్క బ్లాక్ గా (ఏప్రిల్ నుంచి జూలై వరకు 1 బ్లాక్, ఆగస్టు నుంచి నవంబరు వరకు 1 బ్లాక్, డిసెంబరు నుంచి మార్చి నెల వరకు 1 బ్లాక్) గా విభజించడం జరిగిందని ఇప్పుడు ఉన్న బ్లాక్ ప్రకారం మార్చి 31వ తేది వరకు ఉచిత గ్యాస్ సిలిండర్ ను బుక్ చేసుకునే అవకాశం ఉంటుంది కావున లబ్ధిదారులు కంగారు పడకుండా గ్యాస్ ఏజెన్సీల వద్ద ఇబ్బందులు పడకుండా బుక్ చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు ఉన్న వారికి ఆధార్ కార్డు తో అనుసంధానం చేయడం జరిగిందని దాని ద్వారా లబ్ధిదారులకు ఎంత భూమి ఉంది ? ఎంత మేర కరెంట్ బిల్లు వస్తుంది లాంటి తదితర అంశాలను పరిగణంలోకి తీసుకొని అర్హుల జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. సదరు డేటా మేరకు పెన్షన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్యాస్ బుకింగ్ ఆన్లైన్/గ్యాస్ ఏజెన్సీల దగ్గర కూడా అవసరాన్ని బట్టి బుక్ చేసుకొని గ్యాస్ వచ్చిన వెంటనే గ్యాస్ ఏజెన్సీల వారికి నగదు చెల్లించిన ఒకటి లేదా రెండు రోజుల్లో ఆధార్ కు లింక్ అయిన బ్యాంకు ఖాతాకు నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫోన్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే రిజిస్టర్ చేసుకోవచ్చు అని వారి అభ్యర్థనలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మహిళలు అందరూ ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా వచ్చే గ్యాస్ సిలిండర్ ను ఇతరులకు ఇవ్వకుండా మహిళలు వారి సొంత అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఆడపడుచు ఆనందంగా పండుగ చేసుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కుటుంబాలు బాగా ఉండాలని, సమాజం బాగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు, ప్రజల మేలు కొరకు గౌరవ ముఖ్యమంత్రి కృషి చేయడం జరుగుతుందన్నారు.

అంతకుముందు దీపం-2 పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారులు వారి అభిప్రాయాలను మంత్రికి వివరించారు. అదే విధంగా ఒకటవ తేదీన అర్హులైన లబ్ధిదారులకు అందజేసే ఎన్టీఆర్ పెన్షన్ భరోసా నగదును లబ్ధిదారులకు స్వయంగా మంత్రి, ఎంపీ, జాయింట్ కలెక్టర్ అందజేశారు.

అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ పంపిణీ చేయనున్న ఉచిత గ్యాస్ పంపిణీ వాహనాన్ని మంత్రి జెండా ఊపి ప్రారంభించి, నేరుగా బుధవారపేటలోని ఉచిత గ్యాస్ లబ్దిదారులైనా లక్ష్మీదేవి, దేవిక ఇంటి వద్దకే స్వయంగా వెళ్లి గ్యాస్ సిలిండర్లను మంత్రి, ఎంపీ, జాయింట్ కలెక్టర్ లు పంపిణీ చేశారు..

కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిఎస్ఓ రాజరఘువీర్, మెప్మా పిడి నాగశివలీల, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం



## జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో...**అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడిన త్యాగమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు గారని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య కొనియాడారు.

శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బీసీ వెల్ఫేర్ అధికారిని వెంకట లక్ష్మమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ఒక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. భాష ప్రతిపాదికపైన ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం అన్నారు.ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబరు 1వ తేదిన ఏర్పాటైనప్పటికీ పొట్టి శ్రీరాములు గారి ప్రాణ త్యాగం వల్ల ఏర్పడిన భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1956 నవంబరు 1వ తేదిన ఏర్పాటయిందని, ఈ సందర్భంగా వారిని గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. త్యాగధనుల స్ఫూర్తితో అధికారులు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదామన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాంటి నాయకులను ఈ తరం ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుందని కావున అధికారులందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. 2014 సంవత్సరంలో మరల తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ విడిపోయి అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం నవంబర్ ఒకటో తారీకున ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ను మనము జరుపుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ అన్నారు.

మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఒకప్పుడు మద్రాస్ పరిధిలో ఉన్న మన ఆంధ్ర రాష్ట్రం మనకు ప్రత్యేక రాష్ట్రం కావాలని చాలామంది నాయకులు రాష్ట్ర విభజన కోసం పోరాడారు. ఆ సమయంలోనే అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహార దీక్షను చేపట్టి 58 రోజులు దీక్ష చేసి అమరులయ్యారు. ఆంధ్రులు ఏ కార్యక్రమమైన మొదలు పెడితే సాధించేంత వరకు వదలరని నిరూపించారు. పొట్టి శ్రీరాములు. 1953 అక్టోబరు 1వ తేదిన ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు అయింది. అప్పుడు కర్నూలు రాజధానిగా ఉండి కర్నూలు నగరంలోని పరిపాలన సౌలభ్యం కొరకు అధికారుల



నివాసాల కొరకు కర్నూలు నగరంలో ప్రాతిపదికపై ఏ క్యాంప్, బి క్యాంప్, సి క్యాంప్, ఈ విధంగా ఏర్పాటు కూడా చేసుకోవడం జరిగిందన్నారు. 1956 నవంబర్ ఒకటో తారీఖున ఆంధ్ర ప్రదేశ్ విశాలాంధ్రగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణతో కలుపుకొని హైదరాబాదు రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు.తెలుగు వారి ప్రయోజనాలను కాపాడాలన్న ఉద్దేశంతో పొట్టి శ్రీరాములు గారు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప మహనీయులు అని కీర్తించారు.

తొలుత జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలలో భాగంగా చిల్డ్రన్స్ పార్కులోని అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బిసి సంక్షేమ శాఖ అధికారి వెంకట్ లక్ష్మమ్మ, కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక చంద్రబాబుకే సాధ్యం

ఒక్క అవకాశం అంటూ వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి

అబద్ధపు రాజకీయాలు స్కాములు చేయడం జగన్ కే చెల్లు

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత

సత్యసాయి జిల్లా పెనుకొండ లో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

జెండా ఊపి గ్యాస్ పంపిణీ చేసే వాహనాలను ప్రారంభించిన మంత్రి సవిత

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి గ్యాస్ సిలిండర్ అందజేసిన మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ ఎమ్మార్వో కార్యాలయం నందు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలీ శాఖ మంత్రి సవిత.. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే వాహనాలను మంత్రి సవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూసంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక చంద్రబాబుకే సాధ్యంమని నాడు 25 ఏళ్ళ క్రితం దీపం పథకం పెట్టి, ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలో అమలులో భాగంగా ఇప్పుడు హామీ ఇచ్చినట్టు, దీపం–2 పథకం ద్వారా, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని ,మన సత్యసాయి జిల్లాలో 5,36,289 మంది లబ్ది దారులకి అందచేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని,

ఒక్క అవకాశం అంటూ వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైసీపీ ప్రభుత్వం ఆర్పేసింది. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి సైకోకి ఐదేళ్లు పట్టిందని చంద్రబాబు మూడు వేల పెన్షన్ ను ఒకే ఒక్క సంతకంతో నాలుగు వేలు చేసారు. వైసిపి హయాంలో ఒక్క డిఎస్సీ వెయ్యలేదు. మనం 16,500 పోస్టులతో మెగా డిఎస్సి కి నోటిఫికేషన్ ఇచ్చామని . సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ. దీపావళి సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు గ్యాస్ సీలిండర్ ఉచితంగా ఇస్తున్నాం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మనం నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవిత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ఆనందరావు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు నియోజకవర్గ 5 మండలాల ఎమ్మార్వోలు అధికారులు , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...





# మహిళాపక్షపాతి ప్రభుత్వం మాది - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

## మహిళా సాధికారిత మా లక్ష్యం - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** మనది మహిళా పక్షపాతి ప్రభుత్వం అని, దీపం 2.0 పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. దీపం పథకం 2.0ను బైరాగిపట్టెడలోని మహాత్మాగాంధీ హైస్కూల్ లో లబ్దిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అందించారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపం 2.0 పథకాన్ని దీపావళి కానుకగా మహిళలకు అందించిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మహిళల సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందని ఆయన అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల కూడా త్వరలోనే నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి నియోజకవర్గంలో 1, 14,900 ఎల్ పీజి కనెక్షన్స్ ఉంటే అందులో 49 వేల మందికి దీపం 2.0 వర్తిస్తుందని ఆయన చెప్పారు. దీని కోసం సంవత్సరానికి 17 కోట్ల చొప్పున ఐదేళ్ళలో 86కోట్లు ప్రభుత్వం వ్యయం చేస్తోందని ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ దీపం 2.0 పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడే మంచి పథకమన్నారు. తనకు ఊహ తెలిసిన రోజుల్లో గ్యాస్ సిలిండర్ వ్యయంతో కూడినది కావడంతో.. కట్టెల పొయ్యిలే ఎక్కువ మంది వాడేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. కట్టెల పొయ్య కారణంగా మహిళలు ఎక్కువ మంది ఊపితిత్తుల వ్యాధితో బాధపడే వారిని ఆమె చెప్పారు. దీపం 2.0 కింద ఏడాదికి మూడు సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని ఆమె తెలిపారు. ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్లను ఏజెన్సీలు, మహిళలు దుర్వినియోగం చేయకుండా చూడాలని ఆమె కోరారు. గ్యాస్ సిలిండర్ మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాలకే ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె చెప్పారు. దీపం 2.0 పథకం బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఉంటే ప్రతి సోమవారం జరిగే ప్రజాఫిర్యాదుదారుల వేదిక ద్వారా పరిష్కరించుకోవాలని లబ్దిదారులకు ఆమె విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ ప్రాంతంలో పేకాట రాయుళ్ళ అరెస్టు

**పాములపాడు నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్-నంద్యాల** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డి.ఎస్.పి-ఆర్. రామంజి నాయక్ గారికి రాబడిన సమాచారం ఆత్మకూరు మరియు పాములపాడు గ్రామ పొలి మెరలలో నల్లమల అడవి ప్రాంతములో ఆత్మకూరు పట్టణానికి చెందిన ఈశ్వర్ మరియు రవి, కరివేన గ్రామానికి చెందిన రాజేష్ లు ఆర్గనైజ్ గ్యాంబ్లింగ్ ఆడిస్తున్నారని సమాచారం రాగా, సదరు సమాచారముపై ఆత్మకూరు రూరల్ సీఐ- ఎం.సురేశ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దినము ఉదయం భానుముక్కల గ్రామ పొలిమెరలో గల నల్లమల అడవిలో కొంతమంది వ్యక్తులు పేకాట అడుచున్నారని సమాచారం రాగా, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, ఆత్మకూరు టౌన్ ఎస్సై- నారాయణ రెడ్డి మరియు పాములపాడు పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీతో పాటు కలసి అక్కడికి వెళ్ళి పేకాట రాయుల్ల(ఆడేవారిని)ను పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని, సిద్దాపురం గ్రామానికి చెందిన సామెల్, ప్రభాకర్, నవీన్, ప్రవీణ్, పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామానికి చెందిన వెంకటరమణ, విజయ చంద్ర, చిన్న మద్దిలేటి, వెలుగోడు మండలంలోని, గుంతకందాల గ్రామానికి చెందిన శివ కుమార్, ఆత్మకూరు మండలంలోని, వెంకటపురం గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి, బండిఆత్మకూరు మండలంలోని, సంత జూటూరు గ్రామానికి చెందిన చెన్న కృష్ణుడు లను పట్టుకొని, వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 75,000/- నగదు, 08 సెల్ ఫోన్ లు, 4 ద్విచక్ర వాహనములను ముందస్తు చర్యలలో భాగంగా సీజ్ చేయడం జరిగిందన్నారు. సదరు ప్రదేశం నుండి ఆత్మకూరు పట్టణానికి చెందిన ఈశ్వర్, రవి, సత్యం, రాజేష్, రవి, సింగవరం గ్రామానికి చెందిన సత్యం, ఓబులెసు, సంతజూటూరు గ్రామానికి చెందిన చాంద్ భాష, రియాజ్ లు పారిపోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలపాలైన మట్కా, పేకాట, జూదం మరియు అక్రమ మద్యం అమ్మకం సమాచారం వున్న యెడల పోలీసులకు సమాచారం తెలుపగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ యాగంటి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఊయల సేవ

**శ్రీశైలం నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** లోకకల్యాణం కోసం దేవస్థానం ( 01.11.2024) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.

ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.

అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.

ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించ బడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



## బదలీపై వెళ్లి న ఏ ఏ ఓ సురేంద్ర నాథ్ కు ఘన సన్మానం..

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణంలోని జీవిత బీమా సంస్థ కార్యాలయంలో సహాయ పరిపాలన అధికారిగా మూడు సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి కర్నూలుకు బదిలీ అయిన సురేంద్రనాథ్ ను శుక్రవారం సాయంత్రం బ్రాంచ్ అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ అందించిన సేవలను బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు కొనియాడారు. సన్మాన గ్రహీత సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో తాను పనిచేసిన అనుభవం మరువలేనిదని ఇక్కడ ఏజెంట్లు ఎంతో సహృదయత కలిగిన వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ మురళీధర్, అభివృద్ధి అధికారులు, క్లియా, లియాఫి ఏజంట్ల సంఘం నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.




## అంగన్వాడి కేంద్రంకు ఫ్యాన్ ను విరాళం

**మహానంది నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** మహానందిలోని అంగన్వాడీ కేంద్రం 2 కు మహానంది దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ పశుపుల సుబ్బారెడ్డి టేబుల్ ఫ్యాన్ ను విరాళంగా అంగన్వాడి టీచర్ పుష్పకళకు శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ఉక్కకు గురవుతున్నారన్న విషయం తెలుసుకొని వారి సౌకర్యార్థం విరాళంగా ఫ్యాన్ అందజేయడం జరిగిందన్నారు.



## టీటీడీ పాలక మండలి సభ్యులుగా నియమితులైన వైద్యం శాంతారాంకు

### శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన - నాయి బ్రాహ్మణ సంఘం



**పాములపాడు నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్ :**-నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్ మాట్లాడుతూ టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమితులైన నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతరాం కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా నంద్యాల జిల్లా కన్వీనర్ ఎం. వెంకట రమేష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు అన్ని పదవులలో సముచిత స్థానం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూన్నాము అన్నారు. నాయి బ్రాహ్మణులు రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి ఒక తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి కూటమి పార్టీలు గెలవడానికి నాయి బ్రాహ్మణులు వెన్నెముకగా కష్టపడి పని గెలిపించడానికి కృషి చేశారన్నారు. అలాగే నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీ తెలుగుదేశం పార్టీ తరపున గెలవడం చాలా సంతోషమన్నారు. నాయి బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ వెంటే నడుస్తామని వాగ్దానం చేశారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి-



**పాములపాడు నవంబర్ 1పల్లె వెలుగు న్యూస్** ఇంటింటికీ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ పిలుపునిచ్చారు. పాములపాడు మండలం మిట్ట కందల గ్రామంలో చెట్లు నాటి ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని నీరు పోసి పరిరక్షించాలన్నారు. చెట్ల వలన మనకు స్వచ్ఛమైన గాలి వర్షాలు మంచి వాతావరణము మంచి ప్రకృతి లభిస్తుందని ఆయన అన్నారు. మానవ మనుగడకు చెట్లే ప్రధానమైన కారణమని వాటి వలన ఆక్సిజన్ తయారై మనిషి జీవించడానికి చెట్లు కారణం అవుతాయని ఆయన అన్నారు కనుక ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి ఆవరణలో చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణ. ప్రేమ రాజు. బుడ్డన్న. శివ రాముడు.అబ్రహం. సురేష్. పరిటాల రవి. సుంకన్న .కత్తి. తదితర నాయకులు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు



**నందికొట్కూరు నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతలో భాగంగా శుక్రవారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పట్టణంలోని ఏబీఎం పాలెం కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ల నగదు మొత్తాన్ని వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం పాలెం టిడిపి నాయకులు కాటేపోగు సన్నీ, కుమార్ రాజా, అడివప్ప,తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, చిన్న వంశీ, గుండెపోగు కళ్యాణ్, బంగారు సూరి,ప్రకాష్,మరియు సంఘ పెద్ద మనుషులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డెరులను ఎస్ టి జాబితాలో పునరుద్ధరించండి-వడ్డెర సంఘం-:

**పాములపాడు నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** అణగారిన కులాల్లో అత్యంత వెనుకబడిన వడ్డెరులను తిరిగి ఎస్ టి జాబితాలో పునరుద్ధరించాలని లిఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్,ఏపీ వడ్డెర సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఓర్సు.రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పాములపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్, ఏపీ వడ్డెర సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఓర్సు.రామసుబ్బయ్య మాట్లాడుతూ 1972లో వడ్డెరులను ఎస్.టి జాబితాలో నుంచి తొలగించి తీరని అన్యాయం చేశారని అన్నారు.రాష్ట్రంలో వడ్డెరుల జనాభా 40లక్షలు ఉందని, నంద్యాల జిల్లాలో వడ్డెరుల జనాభా 4లక్షల వరకు ఉందని తెలిపారు. క్వారీల్లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు ఎంతో మంది వడ్డెర కార్మికులు మృత్యువాత పడుతున్న ఇంతవరకు ఎలాంటి భీమా వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కొండలు,గుట్టలు,భవన నిర్మాణ, వంతెనలు నిర్మాణాల్లో వడ్డెరుల శ్రమ ఉందని గుర్తించాలని ప్రభుత్వాలకు సూచించారు. వడ్డెరులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు.వడ్డెరులను తిరిగి ఎస్ టి జాబితాలో చేర్చేలా త్వరలో జరిగే మంత్రివర్గ సమావేశంలో తీర్మాణించాలని అన్నారు.1972కు ముందు వడ్డెరులకు ఉన్న ఎస్ టి రిజర్వేషన్ ను తక్షణమే కల్పించి ఎస్ టి కుల ధృవీకరణ పత్రాలను వడ్డెరులకు జారీ చేయాలని స్పష్టం చేశారు.వడ్డెరులకు తిరిగి ఎస్ టి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని కోరారు.మాకు గతంలో ఉన్న రిజర్వేషన్ ను మాత్రమే అడుగుతున్నామని తక్షణమే బీసీ-ఏ జాబితాలో నుంచి తొలగించి ఎస్ టి జాబితాలో తిరిగి వడ్డెరులను చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వడ్డెరులకు రాయితీ పై రుణాలు,పనిముట్లు, యంత్రాలు అందించి వడ్డెరుల ఆర్థికాభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వడ్డెర యువజన సంఘం అధ్యక్షులు పల్లపు మౌలాలి,నాయకులు ఓర్సు రామకృష్ణ, మంజుల నాగార్జున, మంజుల మద్దిలేటి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు :** వెలుగోడు మండలంలోని 104 ఉద్యోగులు డ్రైవర్ సయ్యద్ నూర్, హాఫీజ్, డేట్ ఏంట్రి ఆపరేటర్ బాల సంజన్న నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జీతాలు ప్రభుత్వం అందజేయడం లేదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 14 రోజులు నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు జీతాలు అందజేయాలని కోరారు.

## కల్లూరు సబ్ రిజిస్టర్ ను కలిసిన ఉప కులాల నాయకులు.



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో..** ఈరోజు కల్లూరు సబ్ రిజిస్టర్ ఆఫీసర్ గౌరవ శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా ఎస్సీ ఉపకులాల నాయకులు తాటికొండ నారాయణ , టీచర్స్ నాగరాజు , ప్రసాద్, బజార్ కలిసి, కొత్తగా బాధ్యతలు తీసుకున్న కల్లూరు సబ్ రిజిస్టర్ కె శ్రీనివాసరావు ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. మీరు మరింత మంచి హొదాల్లో పోతూ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరినారు.

## ఆకాశదీప దర్శనం సర్వపాపహరణం

### మహానంది క్షేత్రంలో ప్రారంభమైన కార్తీకమాసం ఉత్సవాలు



**మహానంది నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** ఆకాశదీప దర్శనం సర్వపాపహరణం అని మహానంది దేవస్థానం వేదపండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మహానంది క్షేత్రంలో ఆకాశదీపం దర్శనంతో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ,వరుణపూజ చేసి అనంతరం ఆకాశదీపాన్ని వెలిగించి దీపగౌరి పూజలు చేసి,ఆకాశ దీపాన్ని ధ్వజస్తంభం పైన కొలువుంచారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కార్తీకమాసం ఉత్సవాలు పురస్కరించుకొని మహానంది క్షేత్రంకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వేదపండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ కార్తీక మాసం శివ కేశవులకు పరమ పవిత్రమైన మాసం అన్నారు. కార్తీక మాసంలో చేసే స్నానం,దీపం,పూజ,దానం విశేష ఫలితాలను ఇస్తుందన్నారు. ఆకాశ దీపకాంతితో ఆ ప్రాంతమంతా శివ తేజస్సుతో నిండు ఉంటుందన్నారు. ఆకాశం మార్గంలో సంచరించే పితృదేవతలకు మార్గం చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. కావున కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ మహానంది క్షేత్రం దర్శించి,పరమ పునీతులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకుడు శశిధర్ రెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పరిశీలించిన డీపీఓ జమీవుల్లాజి



**మహానంది నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా పేర్కొన్నారు. మహానంది గ్రామంలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను తనిఖీ చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇంటికి వెళ్లిపింఛన్ పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ గురించి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,పంచాయతీ సెక్రెటరీలు నాగ సంజీవరావు,భాస్కరు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం..







### ప్రజలకు అసలైన దీపావళి పండుగ నేడే...

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 1పల్లె వెలుగు న్యూస్** ఆళ్ళగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన దీపం- 2 పథకం కింద జరిగిన గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఏవైతే హామీలు ఇచ్చారో వాటన్నింటినీ తూ.చా తప్పకుండా ప్రతి ఒక్కటి అమలు చేస్తున్నారని ప్రశంసించారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం తో ప్రారంభమైన హామీలను ఒక్కొక్కటిగానెరవేరుస్తున్నారన్నారు. పేద ప్రజలకు అన్న క్యాంటీన్లు, ఇసుక పాలసీ ని ఇప్పటికే తీసుకొని రావడం జరిగిందన్నారు. ఇక దీపం పథకం విషయానికొస్తే ఈరోజు ప్రజలకు నిజమైన దీపావళి పండుగ వచ్చిందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినప్పుడు అప్పుడు కూడా దీపం పథకాన్ని అమలుచేసి పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందజేయడంజరిగిందన్నారు. 2019 లో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని

నమ్మి ఒక్క చాన్స్ ఇస్తే మనల్ని అందర్నీ రోడ్డు పాలు చేశారని విమర్శించారు. పెన్షన్ పథకాన్ని పెంచి ఈరోజు ఒకటో తారీకునే పెన్షన్లను ఇచ్చిన ఘనత కూడా తమకే దక్కిందన్నారు.

మనల్ని నమ్మి ఓట్లేసిన ప్రజలకు మనం పని చేసి చూపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందన్నారు. ఇదంతా చూసి ఓర్చుకోలేని

వైసీపీ నాయకులు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం కోసం నెరవేర్చలేని హామీలు ఇచ్చారని అవహేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ముందుగా వైసిపి నాయకులకే ఈ దీపం పథకం ద్వారా సిలిండర్లు అందజేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. రాబోయే

ఐదు సంవత్సరాల కాలంలో దీపం పథకం అమలు కోసం ఏకంగా 13 వేల కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరుగుతుందన్నారు.

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రసంసించారు. ఈ పథకం కింద 18 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రతి ఏటా వ్యయం చేయడం జరుగుతుందని తెలిపారు

ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంవత్సరం గడువు లోపల లబ్ధిదారులకు 3 గ్యాస్ సిలిండర్లు మహిళలకు అందజేస్తామన్నారు.

హెచ్.పీ గ్యాస్ ఇండియన్ గ్యాస్ విసిపిఎల్ గ్యాస్ ద్వారా సిలిండర్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

అప్లై చేసుకున్న కూడా గ్యాస్ సిలిండర్లు సకాలంలో అందని లబ్ధిదారులు 1967 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. విదేశాల నుండి పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి లోకేష్ ఎంతో కష్టపడుతున్నారని ప్రశంసించారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు తీపి కబురు..

తమ తల్లి శోభా నాగిరెడ్డి జయంతి (పుట్టినరోజు) నాడే ఆళ్లగడ్డలో ఓ నూతన పరిశ్రమను మొదలు పెట్టబోతున్నామని

ఈ పరిశ్రమ ద్వారా 2 వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రజల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. డిసెంబర్ 16న వందమంది మహిళలకు ట్రైనింగ్ ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకే ఖర్చును కూడా తామే భరిస్తామని తెలిపారు.

మహిళల అభివృద్ధి చెందేందుకు ఈ పరిశ్రమ ద్వారా రూ. 15 వేలు వేతనాన్నిఇవ్వబోతున్నామన్నారు. మహిళలను చిన్నచూపు చూసే ప్రతి ఒక్కరికి మహిళా శక్తి అంటే ఏమిటో అర్థమయ్యేలా చూపిస్తామన్నారు. ఆళ్లగడ్డలో

అన్నా క్యాంటీన్ ద్వారా మూడు పూటలా పేద ప్రజలకు భోజనం అందిస్తున్నామని

రాబోయే రోజుల్లో మరో రెండు క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజలంతా కూడా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతిరత్నకుమారి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి నాయకులు డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, జాఫర్ రెడ్డి బిజెపి లక్ష్మిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ







### -జిల్లాలో 4,04,670 మంది లబ్ధిదారులు
### -సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి
### -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం 2.0 పథకం ద్వారా జిల్లాలో అర్హులైన మహిళలందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణంలో దీపం 2.0 పథకాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్, డీఎస్ఓ వెంకట్రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారులి

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చి నుండి ఫిబ్రవరి వరకు నాలుగు మాసాలకు ఒకటి చొప్పున మూడు సిలిండర్లను పంపిణీ చెయ్యనున్నట్లు మంత్రి తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీకి సంబంధించిన హరిహర, శివశక్తి, వినాయక, శ్రీరామ నాలుగు ఏజెన్సీలు, భారత్, ఐఓవి గ్యాస్ ఏజెన్సీల వద్ద సిలిండర్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే సిలిండర్లను పంపిణీ చేయాలని ఏజెన్సీలకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ప్రవేశం పెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పేద లబ్ధిదారులందరికీ ప్రతి నెల 4,000 రూపాయలు చొప్పున ఉదయం 6 గంటల్లో నుండే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. మాట ఇచ్చిన విధంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే రుచికరమైన మంచి భోజనాన్ని అందిస్తున్నామన్నారు. త్వరలో ఆర్టీసీ ఉచిత బస్సులు కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీనివాస నగర్ నుండి సంజీవనగర్ వరకు సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. జిల్లా కేంద్రమైన నంద్యాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలు విక్రయాలు జరగకుండా నియంత్రించడంతో పాటు మున్సిపాలిటీకి రావాల్సిన పన్నులన్నింటిని వసూలు చేసి పట్టణ సుందరీకరణకు వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దీపం 2.0 పథకాన్ని శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం ప్రారంభిస్తున్నారని ఇందులో భాగంగానే 4,04,670 లబ్ధిదారులకు దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో మూడు సిలిండర్లను పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు 871.50 రూపాయలు చెల్లిస్తే సిలిండర్ డెలివరీ అయిన తర్వాత 24 గంటల నుండి 48 గంటల్లోపు లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ పథకంలో ఇబ్బందులు తలెత్తినచో 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. నంద్యాల తాసిల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీవో సుగుణశ్రీ, కౌన్సిలర్ తమీమ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.

# దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు

### -రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె . నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** ):ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు దీపం పథకం కింద వంటగ్యాస్ సిలిండర్ల పథకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే ఆద్యుడని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కొనియాడారు. రెండు దశాబ్దాల క్రితమే దీపం పథకం ద్వారా మహిళలకు పొగరహిత వంట గ్యాస్ ను అందించడంతో పాటు, మహిళల వంట ఇంటి కష్టాలకు చెక్ పెట్టిన ఘనత సైతం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో భాగంగా దీపం - 2 పథకంను శుక్రవారం బనగానపల్లె పట్టణంలో జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీలో భాగంగా ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీని కలెక్టర్ తో కలిసి, మహిళలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తోందని...ఇందులో భాగంగా దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు ఆత్మగౌరవంతో, ఆర్థిక స్వేచ్ఛతో జీవించాలనే ఆలోచనతోనే అప్పట్లోనే ఈ పొదుపు సంఘాలు, డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. నాడు చంద్రబాబునాయుడు దీపం పథకం కింద గ్యాస్ స్టవ్ లు అందిస్తే, నేడు అది ఉచిత గ్యాస్ ల పంపిణీ వరకు వచ్చిందన్నారు. ఇప్పుడు ఒక్కో కుటుంబానికి గ్యాస్ సిలిండర్ల పంపిణీ ద్వారా రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు ఆదా అవుతుందని మంత్రి అన్నారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 3 నెలల సమయం ఇచ్చిందని, ఎవ్వరూ కూడా తాము వెంటనే బుక్ చేసుకోకపోతే, గ్యాస్ సిలిండర్ కోల్పోతామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. సిలిండర్ బుకింగ్ సమయంలో చెల్లించిన నగదు.. 48 గంటల్లో మీ ఖాతాల్లో పడతాయని తెలిపారు.లి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు 3000 నుండి 4000 రూపాయలు పెంచడం, వికలాంగులకు 6000 రూపాయలు, వైద్య చికిత్స పొందుతున్న బాధితులకు 10 వేలు, 15 వేల రూపాయలను ప్రతి నెల ఒకటో తేదీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ సరఫరా కోసం సిలిండర్ల ఆటోను జెండా ఊపి ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు.



# తొగర్చేడు గ్రామంలో ఘనంగా "నందికి వందనం" కార్యక్రమం

**-మన సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియ చేద్దాం**

**-కార్తీక తొలి సోమవారం 4 వ తారీఖున అన్ని ప్రాంతాలలో "నందికి వందనం " కార్యక్రమం చేపట్టాలి**

**-రైతులకు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** ):భారతదేశ ఆర్థిక ప్రగతికి వ్యవసాయ రంగమే చోదకం అని అందరికి తెలిసిన విషయమే. వ్యవసాయ రంగ ప్రగతి, గ్రామీణ వికాసానికి "పాడిపంటల" సాకారం తొలిమెట్టు అన్నది కూడా అందరికి తెలిసిన విషయమే. వ్యవసాయ రంగ ప్రగతికి కీలకమైన పాడిపంటల సాకారంలో నందికి విశిష్టమైన స్థానం ఉంది. అలాంటి విశిష్ట స్థానం ఉన్న "నంది" కేంద్రంగా, నవ నందుల నిలయంగా నంద్యాల ప్రాంతం కొనసాగడం ఈ ప్రాంత సామాజిక, సాంస్కృతిక ఔన్నత్యానికి తార్కాణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.నంద్యాల కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని సాంస్కృతిక సంస్థలు మన ప్రాంత విశిష్టతను ప్రపంచం ముందుంచే లక్ష్యంతో "నందికి వందనం" అనే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో రాయలసీమలోని పలు ప్రాంతాలలో సాంప్రదాయంగా కొనసాగుతున్న సాంస్కృతిక, సామాజిక అంశాలను సమాజం ముందుంచే కార్యక్రమాలకు తొలి అడుగుగా "నందికి వందనం" కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్ణయించిందని బొజ్జా ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని అమలుపరిచే దిశగా గురువారం నాడు పాణ్యం మండలం తొగర్చేడు గ్రామంలో "నందికి వందనం" ప్రదర్శన కార్యక్రమం రాయలసీమ సాగునీటి సాధనా సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నాయకులు ఏరువ రామచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఏరువ రామిరెడ్డి, మరియు రైతులు,మహిళలు నిర్వహించడం జరిగింది.

గ్రామ పెద్దలు, మహిళలు నందులకు (వృషభ రాజులు) సంప్రదాయకంగా అలంకరించి, వాటికి పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ నందికి వందనం కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించిన తొగర్చేడు గ్రామ ప్రజలకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అభినందనలు తెలుపుతోందని అన్నారు.





మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ రైతాంగం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతున్న నందులను(వృషభ రాజులు) గౌరవిస్తూ ఈ సంవత్సరం కార్తీక మాసం మొదటి సోమవారం అంటే నవంబర్ 4,, 2024 న నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతాంగం "నందికి వందనం" కార్యక్రమం చేపట్టి" మన ప్రాంత విశిష్టతను సగౌరవంగా చాటవలసిందిగా రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపునిస్తోందని బొజ్జా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు మాట్లాడుతూ.. నందికి వందనం కార్యక్రమాన్ని తొలుత తొగర్చేడు గ్రామంలో నిర్వహించాలని కోరిన బొజ్జా దశరథరామిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలనీ, ఆధునీకరణ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలను మరవకుండా ఇటువంటి కార్యక్రమం ఈరోజు మా గ్రామంలో నిర్వహించడం మాకు గర్వకారణమనీ, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, లాయర్ క్రిష్ణారెడ్డి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర నాయుడు, ప్రచార కార్యదర్శి సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రాఘవేంద్ర, భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు జనార్ధన్ రెడ్డి, శివారం నాగేశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగమణి, సరిత మరియు మహిళలు గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీశైల దేవస్థానంలో లోకకల్యాణం కోసం ఊయల సేవ



**శ్రీశైలం . నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** లోకకల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానం లో శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించ బడుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.

అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.

ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.








# శ్రీశైల దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైల. నవంబర్ 01.పల్లె వెలుగు న్యూస్** ):శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో

భాగంగా) శుక్రవారం విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి వారిచే

దక్షయజ్ఞం అనే అంశంపై కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శుక్రవారం సాయంకాలం నుండి ఈ బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమానికి సహాయకులుగా విభూతి చిన్నరావు, వి. రఘురామ్ సహకారాన్ని అందించనున్నారు.

అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీరామ్ ప్రసాద్, కాకినాడ వారిచే శివలీలలు పై కంజరికథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి హార్మోనియం సహకారాన్ని విభూతి చక్రి, తబలా సహకారాన్ని విప్ప శ్రీనివాస్ అందించనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.కార్తికమసోత్సవాల సందర్భంగా విద్యుద్దీకరణ శ్రీశైల దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు.





## పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించిన ఉప కమిషనర్ ఈ ఓ ఎం రామాంజనేయులు.

**బేతంచెర్ల నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్**

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు స్వాతి నక్షత్రమును పురస్కరించుకొని ఆలయ అర్చక బృందం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు శుక్రవారం తెలియజేశారు.భక్త జన సందోహం నడుమ స్వామి అమ్మవార్లకు పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహించడం జరిగింది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టండి. కమిషనర్ ఎన్.మౌర్య. తిరుపతి నగరపాలక సంస్థ



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సీకాం కాలేజ్ సమీపం, లీలామహల్ జంక్షన్ లోని మస్టర్ గదుల వద్ద పారిశుద్ధ్య కార్మికుల హాజరు నమోదును శుక్రవారం తెల్లవారుజాము పరిశీలించారు. అనంతరం జీవకోన, సత్యనారాయణపురం కూడలి, అమెరికన్ బార్, చేపల మార్కెట్, పండ్ల వీధి, గాంధీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను, గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.)ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యేలా చూడాలని, అలా రాని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అలాగే గార్బేజ్ వలనరబుల్ పాయింట్స్ (జి.వి.పి.) వద్ద చెత్త ను వాహనాలతో తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి వద్ద చెత్త సేకరణ ఒక క్రమ పద్ధతి నిర్దిష్ట సమయంలో జరిగేలా చూడాలని అన్నారు. నైట్ స్విపింగ్ కూడా రెగ్యులర్ గా చేయాలని, నగరంలో ఎక్కడా చెత్త కనపడకుండా సిబ్బంది పనిచేయాలని అన్నారు. అలాగే రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధుకుమార్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు..

## పాము కాటుకు బాలుడు మృతి



**పాములపాడు నవంబర్ 1 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామ పంచాయతీ మజార గ్రామమైన వాల్మీకి నగర్ లో పాము కాటుకు బోయ.మహీధర్ నాయుడు(8) అనే బాలుడు మృతి చెందడం జరిగింది.

ఈ సందర్భంగా బాలుడి తండ్రి బోయ.బాలయేసు, తల్లి బోయ. మాధవి లు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి దగ్గర ఆడుకుంటుండగా మట్టి గోడల నుంచి పాము వచ్చి కాటు వేయడం జరిగిందన్నారు. పాము కరిచినట్టు బాలుడు తెలపకపోవడంతో, పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు బాలుడు అపరస్పరక స్థితిలో ఉండడం గమనించి పరీక్షించగా, పాము కరిచినట్టు నిర్ధారణ చేసుకొని, వైద్యుడు దగ్గరికి ఎత్తుకొని వెళ్లగా, ఆ వైద్యుడు పరీక్షించి చాలా ఆలస్యం కావడంతో విషయం మొత్తం శరీరం అంత పాకి బాలుడు చనిపోయినట్టు తెలపడం జరిగింది. వారికి ఉన్న ఒక్కగానొక్క బాలుడు చనిపోవడంతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ ప్రజలు దుఃఖించడం జరిగింది. తల్లిదండ్రులను, ఆ బాలుడు చెల్లిని ఓదార్చడానికి ఎవరి తరం కాలేదు.

## ఆనంద సాయి నియామకంపై సీఎం కు కృతజ్ఞతలు...



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులుగా తెలంగాణలోనీ యాదాద్రి దేవాలయ రూపకర్త ప్రముఖ ఆర్కిటెక్చర్ బురగపు ఆనంద్ సాయి విశ్వకర్మ నియామకంపై ఆళ్లగడ్డ విశ్వబ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. బిసి విశ్వబ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గం కన్వీనర్ రామాచారి విశ్వకర్మ. శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు విశ్వబ్రాహ్మణులకు సముచితస్థానం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణకార కార్పొరేషన్ కు విశ్వబ్రాహ్మణులనే కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు

## మహానంది మండలంలో


### 94.07 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి

**మహానంది నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంను అధికారులు చేపట్టారు.ఉదయం 6 గంటలు నుంచే సచివాలయం సిబ్బంది,అధికారులు లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం,అబ్బీపురం,వివిధ గ్రామాల్లో అధికారులతో కలిసి టీడీపీ నాయకులు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.మహానంది మండలంలో 5,198 పింఛన్లకు గాను 4890 లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి సాయంత్రం 6.30 గంటలకు 94.07 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు.



## రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ టేబుల్ టెన్నిస్ క్రీడలను విజయవంతం చేయండి

### -నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** :పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలో ఈ నవంబర్ నెల 3,4 తేదీలలో స్థానిక డి.ఎస్.ఏ ఇండోర్ స్టేడియం పద్మావతి నగర్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 17 బాల, బాలికల రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహించబోతున్నట్లు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలు నంద్యాల ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వాహక కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహించ బోతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ 13 జిల్లాల నుండి దాదాపు 160 మంది క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు ,50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు మరియు టెక్నికల్ సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు చక్కటి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే వచ్చిన క్రీడాకారులకు బాలికలకు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల నంద్యాల నందు, బాలురకు కె.ఎన్.ఎన్.ఎం మున్సిపల్ పాఠశాల నంద్యాల నందు వసతి సౌకర్యము ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.పీ.రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, నాగరాజు, ట్రెజరర్ భుజంగరావు, ఫిజికల్ డైరెక్టర్లు భరత్ రెడ్డి, చంద్ర, వెంకటేశ్వర్లు,నాగరాజు, చంద్రావతమ్మ, కవిత, ప్రసన్న, రేణుక,జయామణి, శివమ్మ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చరిత్రత్మకం.... పేదలకు భరోసా



**జూపాడుబంగ్లా నవంబర్ 1 పల్లె వెలుగు న్యూస్** జూపాడుబంగ్లా మండలంలోని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ గిరీశ్వర్ రెడ్డి. ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు చేనేత ఒంటరి మహిళలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ అందరి పార్టీ అని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించడానికి రాష్ట్రంలో, నారా చంద్రబాబు నాయుడు, ప్రజల కోసమే పోరాడుతారని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవిస్తారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో గోపికృష్ణ మంచానికి పరిమితమైన, వృద్ధులకు. వికలాంగులకు. 15వేల రూపాయల పెన్షన్ ను మంచానికి పరిమితమైన తరిగోపుల గ్రామానికి చెందిన కె రాముడు కు మండ్లె%శీ% గ్రామానికి చెందిన జలీల్ అహ్మద్ కు. 15 వేల పెన్షన్ కానుకను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడీవో గోపికృష్ణ అందించడం జరిగినది. అదేవిధంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వర్ ప్రాబ్లం ఉన్నందున పెన్షన్ల కార్యక్రమాన్ని ఆలస్యమైందని అన్నారు జూపాడుబంగ్లా మండలంలోని 95 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని ఎంపీడీవో గోపికృష్ణ తెలియజేశారు.



## భవాని మాల దుస్తులు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 01. పల్లె వెలుగు న్యూస్** నంద్యాల చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బైటి పేట, పొన్నాపురం కు చెందిన లింగమయ్య, జానీ, యాకుబ్ లకు హనుమాన్ మాల, భవాని మాల దుస్తులు ఇవ్వడం జరిగింది. దుస్తులు ఇచ్చిన దాతలు పినాకపాణి ( టీచర్ ),

బైరెడ్డి వెంకట్ రెడ్డి ( కౌలూరు ), వెంకటేశ్వర్లు ( ముత్యం ) సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతలపల్లె వాసు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా భవాని మాల దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు.

## 14 ఏళ్ల కిందట వెలిగించిన దీపం ఫలితం నేడు కనిపించింది: పవన్ కల్యాణ్

ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురం గ్రామంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

2009 ఎన్నికలు అయిపోయాక తన జీవితం అగమ్యగోచరంగా అనిపించిందని, ఏంచేయాలో తెలియలేదని వ్యాఖ్యానించారు. అప్పుడు ఐఎస్ జగన్నాథపురం గ్రామానికే వచ్చానని, ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చి స్వామివారిని వేడుకున్నానని పవన్ వెల్లడించారు.

తండ్రీ... నాకు ప్రజల కోసం పనిచేసే శక్తిని ప్రసాదించమని స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. కానీ స్వామి తనకు 14 ఏళ్ల పరీక్ష పెట్టాడని... మొదటి ఎన్నికల్లో ఓడిపోయామని తెలిపారు. దాంతో భవిష్యత్ అంధకారంలా మారిపోయిందని, జీవితంలో చిమ్మచీకటి నెలకొందని పేర్కొన్నారు.

అయితే, 14 ఏళ్ల కిందట ఇక్కడి ఆలయంలో వెలిగించిన దీపం ఫలితం ఇటీవలి ఎన్నికల్లో కనిపించిందని పవన్ వివరించారు. ఇవాళ రాష్ట్రానికే కాదు, దేశంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అండగా నిలబడే శక్తిని, ధైర్యాన్ని ప్రజలతో పాటు ఇక్కడి లక్ష్మీనరసింహస్వామి ఇచ్చారని వెల్లడించారు.

## విద్యార్థులకు దేశభక్తి దృఢ సంకల్పం లక్ష్యం ఉన్నప్పుడే సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజమైన నివాళి

### -కాశీభట్ల శివప్రసాద్ రిటైర్డ్ డిస్టిక్ జడ్జ్





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 1 పల్లె వెలుగు న్యూస్** ): నంద్యాల రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో స్టేట్ బ్యాంక్ కాలనీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రాష్ట్రీయ ఏక్త దివస్ నేషనల్ యూనిటీ డే సందర్భంగా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు నంద్యాల ఈఎన్టి స్పెషలిస్ట్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ మధుసూదన్ రావు రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి కాశీభట్ల శివప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉక్కుమనిషిగా పేరుగాంచిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ రచనలో ప్రముఖ ఒక పాత్ర పోషించిన ఉప ప్రధానిగా సేవలందించి సమర్థవంతమైన నాయకుడిగా అందరి ప్రశంసలు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పటేల్ జీవిత చరిత్రను విద్యార్థులు చదవాలని ఉన్నారు.వారు మహోన్నతమైన స్థానానికి చేరడానికి దేశభక్తి భావజాలంతో భరతమాతకు సేవలు చేస్తూ వాళ్ళ జీవితాలను ఫణంగా పెట్టారు. భారతదేశంలో అనేకమైనటువంటి అంశాలకు ప్రాధాన్యత వహించారు. ముఖ్యంగా స్వాతంత్రానంతరము 568 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి ముఖ్యంగా మూడు సంస్థలు అయినా జూనాగాడ్, హైదరాబాదు, జమ్మూ కాశ్మీర్ సంస్థానాలను భారతదేశంలో పోలీస్ చర్య ద్వారా (ఆపరేషన్ పోలో ద్వారా)భారతదేశంలో విలీనం చేశారు.ఈ విషయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిరస్మరణీయుడు. ఆనాడే మహిళా సాధికారిత సాధించాలని అన్నారు., మద్యపాన నిషేధం ఉండాలని, కుల వివక్ష ఉండకూడదని ఎలుగెత్తి చాటిన మహనీయుడు. గుజరాత్ లోని నర్మదా నది ఒడ్డున అతి ఎత్తైన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం జాతీయ ఐక్యతకు చిహ్నంగా నరేంద్ర మోడీ ఏర్పాటు చేశారని ఇది ప్రపంచంలోని అతి పెద్దదైన ఐరన్ స్టాచు అని అన్నారు. కాబట్టి వారి యొక్క ఆశయాలు అయినా జాతీయత విషయాలను విద్యార్థులు గ్రహించాలని అన్నారు. ఇంకా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాక్టర్ మధుసూదన్ రావు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలు చారిత్రక అంశాలు ఫోటోలతో సహ చక్కగా విద్యార్థులకు వివరించి చెప్పారు.మరొక ప్రముఖ ముఖ్య అతిథి శ్రీ కాశీభట్ల శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని గొప్ప లక్ష్యం దృఢ సంకల్పం కలిగి ఉండాలని అదే సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజమైన ఘన నివాళి అని అన్నారు. భారతదేశానికి మొట్టమొదటి ప్రధాని కావలసిన వారని కానీ జవహర్లాల్ నెహ్రూ మొదటి ప్రధానమంత్రిగా అయ్యారని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధానమంత్రి అయివుంటే ఈరోజు దేశ పరిస్థితులు ఇంతకంటే గొప్పగా ఉండేవని ఇన్ని అరాచక శక్తుల పోరాటాలు ఉండేవి కాదని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిరంతరం దేశం కోసం తపించారని దేశ ఐక్యత కోసం ఆలోచించారని అలాంటి గొప్ప వారి యొక్క జయంతి వేడుకలు మొక్కుబడిగా కాకుండా విద్యార్థులు నిజమైన స్ఫూర్తితో మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని పటేల్ వంటి వారు దేశ ఔన్నత్యం కోసం ఎంతటి వీరోచిత పోరాటాలు చేశారో విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు.కేవలం డబ్బులు సంపాదించడం మాత్రమే కాకుండా ఉన్నతమైన పౌరులుగా దేశ రక్షణలో భాగస్వామ్యం అయ్యే విధంగా వ్యక్తిత్వాన్ని శారీరక దృఢత్వాన్ని ఏర్పరచుకోవాలని ఎన్సిసి క్యాడేట్స్ కు పిలుపునిచ్చారు.

కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేడు దేశం అనేక విచ్ఛిన్నకర శక్తులతో ప్రమాదకర స్థితిలో ఉందని విద్యార్థులు చరిత్రలో నిజమైన అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ చదవాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ వంటి వారు దేశం కోసం చేసిన సేవలు తెలుసుకోవాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్ప రాజనీతి చతురత కలిగిన వారిని గొప్ప విజన్ వ్యూస్ ఉన్న వ్యక్తి అని ఆధునిక భారత్ కోసం ఎన్నో కలలు కన్నారని, దేశ ఐక్యత కోసం జవహర్లాల్ నెహ్రూ గాంధీ వంటి వారితో కూడా రాజీపడని ధోరణితో అనేక విషయాలను విభేదించారని అన్నారు. విద్యార్థులు ఎప్పుడూ కూడా భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్ వంటి వారి యొక్క ముఖచిత్రాలతో గొప్ప నాయకత్వ లక్షణాలను ఏర్పాటు చేసుకోవాలని దాని కోసం ప్రయత్నం చేయాలని అన్నారు. దేశం కోసం పాటుపడే గొప్ప శక్తులుగా విద్యార్థులు ఎన్సిసి క్యాడట్స్ ఎదగాలని అన్నారు.

భారతదేశ%శీ% యొక్క భవిష్యత్తు వికసిత భారత్ యువత చేతులలో ఉందని కాబట్టి యువత అనవసరమైన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమయాభావంతో క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని దేశ ఐక్యతకు పాటుపడాలని కుల మతాలకు అతీతంగా సంఘటిత భావజాలాన్ని ఏర్పరుచుకోవాలని అనవసరమైన రాజకీయాల విషయాలకు దూరంగా ఉండాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబివి సుబ్బయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ అనగానే గుర్తుకు వచ్చేది సంస్థానాల విలీనము అని అన్నారు. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శంగా తీసుకోవాలని వారు నిరాడంబరమైన జీవితాలను గడుపుతూ దేశం కోసం పరితపన చెందారని ఎన్నో గొప్ప విషయాలను మీరు తెలుసుకోవాలని అందుకే ఇంత గొప్ప శుభదినం అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన కార్యక్రమాన్ని విద్యార్థుల సమక్షంలో ఇంత గొప్పగా ఏర్పాటు చేశామని అన్నారు కాబట్టి విద్యార్థులు దేశ సౌభాగ్యంలో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ గొప్ప ఆలోచనలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లా ఐఎంఏ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ మధుసూదన్ రావును కళాశాల యాజమాన్యం ఘనంగా శాలువ మెమెంటాలతో సత్కరించారు.ముఖ్యఅతిథిగా హాజరైన కాశీభట్ల శివప్రసాద్ ని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులు కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు డాక్టర్ లలితా సరస్వతి లెఫ్టినెంట్ కమల్ ఖాన్ లక్ష్మీ దుర్గ ఎన్సిసి బాయ్స్ మరియు గర్ల్స్ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





## అంధకార ప్రపంచంలో ‘అప్పో దీపో భవ’!

పద్నాలుగేళ్లు అరణ్యవాసం చేసిన రాముడు, సీతాలక్ష్మణులతో తిరిగి వస్తున్నాడంటే అయోధ్య ప్రజలు తమ ఆనందాన్నంతా ప్రమిదల్లోకి ఒంపి దీపాలు వెలిగించారట. అయోధ్య దేదీప్యమానమైందట. వియోగం ఎప్పుడూ చీకటే. కలయిక ఎప్పుడూ వేడుకే.

రాముడి కథకూ, చారిత్రక బుద్ధుడి కథకూ ఎందుకో ఎన్నో పోలికలు! కుటుంబాన్ని, రాజ్యాన్ని, దేశాన్ని వదిలి సత్యాన్వేషణకై వెళ్లిన సిద్ధార్థ గౌతముడు, మానవ దుఃఖాలకు కారణాలను, నివారణలను తెలుసుకుని బుద్ధుడయ్యాక, తల్లిదండ్రులు, పుట్టిన నేల పిలిచిందని సందర్శనకు వస్తుంటే, కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తున్న కపిలవస్తు, వీధులన్నిటిలోనూ వెలుతురు ముగ్గులేసి స్వాగతించిందట! ఆ శాక్యప్రజలకు తెలుసు బుద్ధుడు ఉండిపోవడానికి రావడం లేదు, రాజ్యం ఏలడానికీ రావడం లేదు, తన మీద బెంగనే కాదు, బెంగలన్నిటినీ తీర్చడానికి వస్తున్నాడు!

ఆశ్వయుజ, కార్తీకమాసాలలో వచ్చే పండుగలకు అనేక కథనాలున్నాయి. రావణవధ జరిగింది దసరా అంటారు. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులకు విజయం లభించిన సందర్భం అంటారు. అశోకుడు బౌద్ధంలోకి పరివర్తన చెందిన రోజు విజయదశమి అంటారు. పెద్దలను స్మరించుకోవడం, పూలపండుగ చేసుకోవడం, జమ్మి ఆకులు పంచుకోవడం, ఉపవాసనిష్ఠలు, వనభోజనాలు, అనేక సందర్భాలతో ఈ రెండు నెలల కాలం కిక్కిరిసిపోతుంది.

పండగల వెనుక ఉన్న కథలేమైనా, ఈ రెండు మాసాల శరదృతువు, ఎంతో ఆహ్లాదకరమైన కాలం. “శారదరాత్రులుజ్వల లసత్తర తారక హారపంక్తుల”తో అలంకృతమయ్యాయని నన్నయ రాశాడు. వెదజల్లిన కర్పూరపు పుప్పొడిలాగా ఉంటుందట వెన్నెల. వర్ష రుతువు ముగిసి, జలాశయాలు నిండి, పూలవెల్లువతో నేల నేల అంతా ఉప్పొంగిపోతుంది. మబ్బులు లేని ఆకాశాలు, మెరిసే నక్షత్రాలు, కాటుకపొగల కృష్ణ పక్షాలు, తుల్లింతల తేరు మీద రాత్రింబవళ్లు సవారీ చేస్తాయి. మనకు అమావాస్యతో నెలముగుస్తుంది కదా, నేటి దీపావళి తరువాత కార్తీకం కదా? దేశంలో చాలా మందికి, ముఖ్యం ఉత్తరాదికి, పున్నమి నుంచి పున్నమికి నెల. వాళ్లకు కార్తీకం ఇప్పటికే మొదలై పక్షం గడిచింది! కాలపు లెక్కలకేమి గానీ, ఈ రెండు మాసాల మీద కమ్మినదొక జన, వన జాతరల జమిలి రుతువు!

పర్వదినం అంటే, ఒకే సంతోషం అందరి కళ్లలోనూ వెలగడం కదా! లోకకంటకుడు ఎవరో హతుడయ్యాడని, ఎంతో జననష్టం జరిగే యుద్ధంలో విజయం దక్కిందని పండగ చేసుకోవడంలో ఏదో అసౌకర్యం ఉన్నది. శాంతి, కరుణలు నిండిన ఉల్లాసంలో ఉత్సాహంలో కదా సంబరమన్నది! చెడు మీద మంచి విజయంగా ఆ పురాణకథలను చూడాలి అంటారు. ఆ విజయం హింస ద్వారానో, శిక్షించడం ద్వారా, బలవంతంగా నిర్మూలించడం ద్వారానో జరిగినప్పుడు, అక్కడ ఏదో అపజయం కూడా స్ఫురించడం లేదా? మూలకారణాన్ని కాక, వ్యక్తీకరణను మాత్రమే తొలగించే పని ఎవరు చేసినా అది అసంపూర్ణమే. అటువంటప్పుడే, ధర్మసంస్థాపనకు పదే పదే సంభవామి తప్పదని హామీలు పూచీలు ఇచ్చుకోవలసి వస్తుంది. ఒక్క దుష్ట శిక్షణ కూడా చేయకుండానే గౌతమబుద్ధుడు కొత్త ధర్మాన్ని స్థాపించాడే, అనేక ఆదర్శాలను వ్యాపింపజేశాడే? అది ఎట్లా సాధ్యపడింది?

కానీ, ఏది ధర్మం? ఏది మంచి? ఏది చెడుగు? ఓ మహాత్మా ఓ మహర్షీ? ఎవరు ఎవరికి కంటకుడో ఏమో? యుద్ధంలో ఏ పక్షానిది న్యాయమో ఎవరు తేల్చాలి? రాసిన పురాణాలైనా, చరిత్రలైనా విజేతల కథనాలే కదా! ఐదు దశాబ్దాల కిందట శ్రీకాకుళం ఆదివాసులకు అత్యంత ఆప్తులైన ఉద్యమకారులను పోలీసులు కాల్చిచంపినప్పుడు, ఒక పత్రిక ‘నరకాసుర వధ’ అన్నపేరుతో సంపాదకీయం రాసింది. భూమిపుత్రుడు కదా నరకుడు, ఏ ప్రయోజనాల యుద్ధంలో అతను దేనికి చనిపోయాడో? ఆగ్రహాలను, ప్రతీకారాలను కాక, లోలోపల ప్రేమదీపాలను వెలిగించగల రోజులే హర్షరుతువులై, జీవనోత్సవాలైతే ఎంత బాగుండును! పండుగలు కేవలం భక్ష్యభోజ్యాలకు, పూజాతతంగాలకు పరిమితం కాక, ఆయా సందర్భాలలో దాగిన విలువలను తరచి చూడగలిగితే ఎంత సార్థకంగా ఉండును? లేదా, మనిషి తను కాలక్రమంలో సమకూర్చుకుని, దృఢపరచుకున్న కొత్త ఆశయాలకు, లక్ష్యాలకు, నీతికి అనుగుణమైన కొత్త పండుగలను కనిపెడితే, కరకుదనమూ రోషకషాయిత రౌద్రమూ కాక, మానవ ఆదిమ అమాయకత్వాన్ని పులుముకున్న దైవరూపాలనూ ఆవిష్కరిస్తే, వేడుకలు ఎంత దయగా ఉండేవి?

ద్వేషంతో ఎవరినైనా, దేన్నైనా గెలవాలని ప్రయత్నించినప్పుడల్లా, ద్వేషమే గెలుస్తుంది. అట్లాగే, ద్వేషాన్ని ద్వేషంతో ఎప్పుడూ తొలగించలేము. న్యాయమైన ఆగ్రహాన్ని, పదిమంది మీద ప్రేమతో పుట్టే ప్రతిఘటనను కూడా బలప్రయోగంతో అణగార్చలేరు. వ్యక్తి స్వార్థమో, వర్గ, జాతి స్వార్థాలో, ఆక్రమణలో అపహరణలో కొందరిని ఆధిక్యంలోకి అనేకులను అధీనతలోకి నెట్టవచ్చు. దుర్మదంతో ఒకరు దౌర్జన్యం చేయవచ్చు. మరొకరు బక్కకోపం చూపవచ్చు. పరస్పరత కలిగిన సోదరత్వం మిగిలితే, మనుషులకీ తామసాలే అక్కరలేదు! గౌరవప్రదమైన మనుగడ కోసం, కాళ్ల కింద చారెడు నేల కోసం మనిషి పడే తపన, అందుకు అడ్డుపడే అత్యాశలు, వీటి మధ్యే అరిషడ్వర్గాలు! పోరాటాలు యుద్ధాలు సంగ్రామాలు! అప్పుడప్పుడు ఎవరో ఒకరు, ఏదో ఒక సమూహం సంచారిణీ దీపశిఖల్లాగా, లోకం మీదకు లిప్తకాలపు వెలుగులు విసిరి వెళ్లిపోతారు! సృష్టిలో చీకటి సర్వవ్యాపితం, గాఢం, అనంతం అని, వెలుగు మాత్రం స్వల్పం, స్థానికం అంటాడు కార్ల్ సాగన్! ..“లోన జ్వలియించుచున్న మహానలమునకొక విస్ఫులింగమె కాద యీ యుత్సవాగ్ని” అంటూ దీపావళిని అంతర్ బహిర్ యుద్ధారావం చేశారు కవి వేదుల.

జీవులకంటె అధికులమనుకునే మనుషులకే దేవుడు! తక్కిన అన్ని చరాచరాలూ అటానమస్! అబద్ధం, అజ్ఞానం, అధికారం, ఆధిక్యం, అహంకారం... చీకటికి ఎన్నో పర్యాయపదాలు, అర్థం మాత్రం ఒకటే.! కార్తీకరాత్రు దీపాలంకరణకు బాగుంటాయి కానీ, కాలంలోను, స్థలంలోను, మానవహృదయంలోను ప్రమిదలు చీల్చలేని కటికచీకటి రాత్రులు పరచుకుని ఉన్నాయి. పసిపాపల నిదురకనులపై క్షిపణులు, స్ఫటికాకాశాల నిండా ఘాటెక్కిన గంధకధూమాలు, అడవిసిరుల కోసం కడుపుకోతలు, రుతువులన్నీ చెరిగిపోయే విషవాయు విన్యాసాలు, బుసకొట్టే గోడలు, మృత్యుక్రీడలు... మానవ నిశీథిని నిండా నీలి నీడలు! తానే దీపం కావడం సరే, కనీసం తాను మనిషి కాగలడా? కాగలదా? తానే చీకటి కాకుండా కాపాడుకోగలడా? వెలుగులను ప్రేమించడం వడ్డించిన విస్తరి లాంటి విలాసం కాకుండా కాపాడుకుంటుందా? చీకటి వీక్షణలను గుప్పించి, చీకటినే నిశ్వసించి, వెలుతురు పొరలకు తూట్లు పొడవకుండా ఉండగలడా?

“అప్పో దీపో భవ” అన్నాడు తథాగతుడు. తనతోనే తనను అంటిపెట్టుకుని గడిపిన ఆనందుడికి మరణశయ్య మీద ఇచ్చిన సందేశం అది. అదే ఆయన చివరిమాట కూడా. నీకు నువ్వే దీపం! ‘జ్ఞాన సంబుద్ధికి వేరే మార్గం లేదు, పరాధీనత కుదరదు. నీలోపలి దీపాన్ని నువ్వే కనుగొనాలి! ఈ మాటలకు కోటానుకోట్ల పుటల వ్యాఖ్యానాలు వచ్చాయి. మనిషి చేతన మీద అపారమైన భారం మోపుతున్నట్టు కనిపించే ఈ సందేశం, మనుషుల మధ్య అత్యంత సహజ కరుణను పునరుద్ధరించడం... అనాయాసపు, అవలీల లక్ష్యం కాదని గుర్తు చేస్తుంది. కోట్ల కాగడాలు వెలిగించినా చెదిరిపోనంత చీకటి లోకాన ఉన్నదంటాడు గుడిపాటి వెంకట చలం.

హృదయాలను కపిలవస్తు చేసుకుని, ముస్తాబు చేసుకోవాలి. ఎవరో జ్ఞాని నడచివస్తాడని కాదు. కరిమబ్బు లేని కార్తీక ఆకాశం లాగా మనసును నిర్మలం చేసుకుని మనలోకి మనమే నడిచి రావడం కోసం. శాంతి పూసే వేళన ఆ మాత్రం దీపాలంకరణ చేసుకోవాలి!

అసత్యం నుంచి సత్యంలోకి, చీకటి నుంచి వెలుగులోకి మృత్యువు నుంచి అమృతత్వంలోకి నడిపించమని వేదకవి కోరుతున్నాడు. బృహదారణ్యక ఉపనిషత్తులోని ఈ సందేశంలోని ‘తమసోమా జ్యోతిర్గమయ’ అన్న పంక్తి ఆంధ్రజ్యోతికి తొలినాటి నుంచి కరదీపికగా ఉంది. ఎరుకను మించిన వెలుగు లేదు. చీకటిని వెలిగించడంలో అక్షరానికి మించిన జ్యోతి లేదు. ఈ అక్షర కాంతి నిరంతరంగా “ఆంధ్రజ్యోతి” పాఠకులపై వర్షిస్తూనే ఉండాలి!

మనిషి భయాలన్నీ చీకటితోటల్లోనే సంచరిస్తుంటాయి. చీకటంటే భయమున్నవారే చావుకు భయపడతారని స్టీఫెన్ హాకింగ్ అన్న మాట మరింత భయపెడుతుంది. దేవుడనేవాడు పోతన ఊహించినట్టు పెంజీకటికి ఆవల ఉంటాడేమో, మన అపరిచితత్వపు భయాలను పారదోలడానికి ఏదో ఒక శక్తి లేకపోతే ఎట్లా? ఈ మహాసృష్టిలో, అన్ని





